



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 211 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ సోమవారం 7 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥
VOLUME : 11 ISSUE :211 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA MON 7 APRIL 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur




## కమనీయం...రమణీయం

భద్రాచలంలో కమనీయంగా సీతారాముల కల్యాణం...
పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి

- రామ నామస్మరణతో మార్మోగిన భద్రాచలం
- వైభవంగా సీతారాముల కల్యాణం

- సతీసమేతంగా భద్రాద్రికి తరలివచ్చిన సీఎం రేవంత్ రెడ్డి
- తెలుగు రాష్ట్రాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు
- భక్తులతో కిక్కిరిసిన మిథిలా స్టేడియం వేడుకకు హాజరైన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు కొండా సురేఖ, తుమ్మల, పొంగులేటి
- నేడు పట్టాభిషేక మహోత్సవం
- చీఫ్ గెస్టుగా విచ్చేయనున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

## ఆంధ్రప్రదేశ్ దూసుకుపోతోంది

- GoIStats తాజా గణాంకాలను ప్రస్తావించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- మన రాష్ట్రం 8.21% వృద్ధిని సాధించిందని వెల్లడి
- కలసికట్టుగా కృషి చేసి మరింత ఉజ్వలమైన భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపు



**పెన్ పవర్ డెస్క్:**రఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.. 2024-25 సంవత్సరానికి గాను మన రాష్ట్రం దేశంలోనే రెండవ అత్యధిక వృద్ధి రేటును నమోదు చేసినట్లు GoIStats తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయని తెలిపారు.

“మన రాష్ట్రం 8.21% వృద్ధిని సాధించింది. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపే మన విధానాలు ఆంధ్రప్రదేశ్‌ను సంక్షోభం నుంచి వృద్ధి పథంలోకి తీసుకెళ్లాయి. రాష్ట్రాన్ని నూతన విశ్వాసంతో ముందుకు నడిపించాయి. వ్యవసాయం, తయారీ, సేవల రంగాల్లో విస్తృత పునరుజ్జీవనం, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, పునరుత్పాదక ఇంధన రంగాల్లో భారీ పెట్టుబడులు ఈ ప్రగతికి చోదకాలుగా నిలిచాయి. ఈ సామూహిక విజయానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ నా అభినందనలు. మనం కలసికట్టుగా కృషి చేసి మరింత ఉజ్వలమైన భవిష్యత్తును నిర్మిద్దాం” అని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు జాతీయ మీడియాలో ఏపీ ఘనతపై వచ్చిన కథనం క్లిప్పింగ్ ను కూడా చంద్రబాబు తన ట్వీట్ లో పంచుకున్నారు.

## బీజేపీ నేతలకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్

- బీజేపీ 46వ వ్యవస్థాపక దినోత్సవం
- బీజేపీ ఘనతలను ప్రస్తావించిన పవన్ కల్యాణ్
- దేశవ్యాప్తంగా లక్షలాది మంది విశ్వాసాన్ని పొందిన పార్టీగా అభివృద్ధి చెందిందని కితాబు



**పెన్ పవర్ డెస్క్:**భారతీయ జనతా పార్టీ (బీజేపీ) 46వ వ్యవ స్థాపక దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భం గా జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. బీజేపీ నేతలకు, కార్యకర్తలకు హృదయపూర్వక

వివరాలు 2లో..

## కొందరు ఎప్పుడూ ఏడుస్తూనే ఉంటారు... సీఎం స్టాలిన్ పై మోదీ విమర్శలు

- తమిళనాడుకు నిధులపై స్టాలిన్‌కు మోదీ కౌంటర్
- నిధుల కేటాయింపుపై స్పష్టీకరణ
- గతంతో పోలిస్తే తమిళనాడుకు మూడు రెట్లు ఎక్కువ నిధులు ఇస్తున్నామని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**తమిళనాడులోని రామేశ్వరంలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ చేసిన ఆరోపణలను

వివరాలు 2లో..

## ట్రంప్ కు వ్యతిరేకంగా అమెరికన్ల నిరసన..

- వాషింగ్టన్ డీసీలో రోడ్లపైకి వేలాదిగా జనం
- మొత్తం 50 రాష్ట్రాల నుంచి తరలివచ్చిన అమెరికన్లు
- ట్రంప్ నిర్ణయాలతో దేశంలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగం పెరుగుతుందని ఆందోళన





**పెన్ పవర్ డెస్క్:**అమెరికాలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు వ్యతిరేకంగా వేలాది మంది ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారు. ట్రంప్, మస్క్ తీసుకుంటున్న నిర్ణయాల వల్ల దేశంలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగం పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 50 రాష్ట్రాల నుంచి ప్రజలు ఈ ఆందోళనలలో పాల్గొన్నారు. ట్రంప్ రెండోసారి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించాక జరిగిన అతిపెద్ద నిరసన కార్యక్రమం

వివరాలు 2లో..

## అయోధ్యలో అద్భుతం..

### బాల రాముడి నుదిటిని తాకిన సూర్యకిరణాలు



**పెన్ పవర్ డెస్క్:** శ్రీరామ నవమి శుభ సందర్భంగా అయోధ్య రామాలయంలో అద్భుతం చోటుచేసుకుంది. నవమి రోజున బాలరామయ్యకు మధ్యాహ్నం12 గంటలకు అభిషేకం నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నం12 గంటలకు సూర్యకిరణాలు బాలరాముడి నుదిటిపై నాలుగు నిమిషాల పాటు ప్రసరించాయి. ఈ దివ్యఘట్టాన్ని ‘సూర్య తిలకం’ అని పిలుస్తారు. ఆలయంలో జరిగిన అద్భుతాన్ని యావత్ దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న రామ భక్తులు తిలకించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసింది ఆలయ ట్రస్ట్. ఈ దివ్య సంఘటన రాముడి జననాన్ని ప్రతీకగా సూచిస్తుంది. సూర్యకిరణం దేవత నుదిటిపై ప్రకాశింపజేసి వేడుకలకు ఆధ్యాత్మిక ప్రకాశాన్ని జోడించింది.

## తిరుమల శ్రీవారి సేవలో ఏపీ హోంమంత్రి



- కుటుంబంతో కలిసి స్వామి వారి దర్శనం
- అభివృద్ధిలో రాష్ట్రం ముందుండాలని వేడుకున్నట్లు వెల్లడి
- రాష్ట్ర ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన హోంమంత్రి అనిత

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ హోంమంత్రి వంగలపూడి అనిత శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ సందర్భంగా ఆమె కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు, అర్చకులు హోంమంత్రికి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. వీఐపీ బ్రేక్ దర్శనంలో అనిత కుటుంబం స్వామివారి సేవలో పాల్గొంది. మొక్కులు చెల్లించుకున్న అనంతరం రంగనాయకుల మండపంలో ఆలయ పండితులు హోంమంత్రికి వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

### జగన్ కు వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే ఛాన్స్
# ఉంటుందా? డౌటేనట

వైసీపీ అధినేత జగన్ కు పెద్ద సమస్య వచ్చిపడిందంటున్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయన పోటీ చేసే అవకాశం ఉండకపోవచ్చని అంటున్నారు. ముఖ్యంగా న్యాయవాది, వైఎస్ రాజశేఖర్ రెడ్డికి సన్నిహితుడిగా ముద్రపడిన ఉండవల్లి అరుణ్ కుమార్ ఇదే రకమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎందుకంటే జగన్ పై ఉన్న కేసులు తుది దశకు చేరుకున్నాయి. వీటితో పాటు కొత్త కేసులు కూడా మెడకు చుట్టుకునే అవకాశముంది. 2014 కు ముందు నమోదయిన క్విడ్ ప్రోకో కేసుల్లో ఇంకా తీర్పు వెలువడలేదు. దీంతో పాటు తాజాగా మద్యం కేసు కూడా మెడకు చుట్టుకునే అవకాశముందన్నది ఉండవల్లి అరుణ్ కుమార్ అభిప్రాయంగా ఉంది. క్విడ్ ప్రోకో కేసులో జగన్ కు శిక్షపడితే ఇక 2029 ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉండదని ఆయన చెబుతున్నారు.

**కేసులతో ఉక్కిరిబిక్కిరి...**

ప్రస్తుతం బీజేపీతో సయోధ్యగా కొనసాగిస్తున్నప్పటికీ టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ లు కూడా మోదీ సర్కార్ పై వత్తిడి తెచ్చే అవకాశముంది. ఎందుకంటే గత ఎన్నికలలోనే జగన్ కు నలభై శాతం ఓట్లు వచ్చాయి. ఇప్పటి వరకూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు పర్చకపోవడంతో కూటమి ప్రభుత్వంపై కొంత ప్రజల్లో అసహనం, అసంతృప్తి ఉంది. రానున్న నాలుగేళ్లలో సూపర్ సిక్స్ హామీలు చేసినా సహజంగా అధికారంలో ఉండే ప్రభుత్వ వ్యతిరేకత కొంత మూడు పార్టీలకు ఇబ్బందికరంగా మారుతుంది. జగన్ మాత్రం వచ్చే ఎన్నికల్లోనూ ఒంటరిగానే పోటీ చేస్తారు. ఎవరితోనూ పొత్తుకు వెళ్లరు. ఈ విషయంలో మరో అనుమానానికి తావులేదు.

**ఏ మాత్రం తేడా కొడితే...?**

ప్రస్తుతం కూటమిలో ఉన్న మూడు పార్టీలు కలసి పోటీ చేసినా ఏమాత్రం తేడా కొట్టినా ఓట్ల శాతం మారితే సీట్లు కూడా గల్లంతవుతాయి. అందుకే జగన్ పోటీ చేసే అవకాశం కోల్పోతే వైసీపీ నేతలు మానసికంగా సగం అపజయం పాలయినట్లేనన్న లెక్కలో ఉన్నారు. అదే సమయంలో ప్రజలు కూడా జగన్ కాకుంటే మరొకరు ఎవరికైనా ఇంతటి హైప్ లభించే అవకాశం ఉండకపోవచ్చన్న అంచనాలున్నాయి. అందుకే వైఎస్ జగన్ పై గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న క్విడ్ ప్రోకో కేసులలో కనీసం రెండు మూడేళ్లు శిక్షను విధించినా పోటీ చేయడానికి అనర్హత వేటు పడే అవకాశముందని కూడా ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. ఇప్పటికే ఈ కేసుల విచారణ లో వేగం పుంజుకుంది.

**పోటీకి అనర్హత...?**

ఈ నేపథ్యంలోనే ఏ మాత్రం జైలుశిక్ష పడితే ఇక జగన్ కు 2029 ఎన్నికల్లో పోటీ చేసే అవకాశముండదన్నది ఉండవల్లి అరుణ్ కుమార్ విశ్లేషణగా ఒక టీవీ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూను బట్టి తెలుస్తోంది. అప్పుడు తప్పనిసరి పరిస్థితుల్లో వైఎస్ భారతిని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించాల్సి ఉంటుంది. జగన్ ను కట్టడి చేయాలన్నా, వైసీపీ నుంచి ముప్పు తప్పించుకోవాలనుకున్నా జగన్ కు శిక్షపడటం ఒక్కటే మార్గం. శిక్షపడితే ఎవరూ ఏమీ చేయకుండానే జగన్ పార్టీ సులువుగా దెబ్బతినే అవకాశాలున్నాయి. అందుకే ఈ విషయం తెలిసిన కొందరు సీనియర్ నేతలు, జగన్ కు సన్నిహితంగా ఉన్న లీడర్లతో పాటు బంధువులు కూడా పార్టీని వీడి వెళ్లారంటున్నారు. అయితే అది న్యాయస్థానంలో ఉండటంతో మరి జగన్ విషయంలో జరుగుతున్న ఈ ప్రచారం ఎంత వరకూ నిజమవుతుందన్నది చూడాలి.

# కమనీయం.. రమణీయం







**పెన్ పవర్ డెస్క్:** శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. వేలాది భక్తుల సమక్షంలో సీతారాముల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సతీసమేతంగా హాజరై సీతారాములకు పట్టువస్త్రాలు సమర్పించారు. ముఖ్యమంత్రి దంపతులకు ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించారు. సీతారాముల కల్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల జయజయధ్వానాలతో మారుమోగింది. కాగా, భద్రాచలంలోని మిథిలా మైదానంలో సీతారాముల కల్యాణ వేడుకకు వేదికగా నిలిచింది. అభిజిత్ లగ్నంలో వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ శ్రీరామచంద్రమూర్తి సీతమ్మ మెడలో మాంగల్యధారణ చేశారు. ఈ వేడుకకు రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు.ఈ కళ్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులకు అన్నదానం, తాగునీరు, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేశారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.ఉదయం 9 గంటలకు కల్యాణ క్రతువు ప్రారంభం కాగా, 10 గంటల సమయంలో సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా మిథిలా కళ్యాణ మండపానికి తీసుకొచ్చారు. కల్యాణానికి మూడు నెలల ముందే గోటితో ఒలిచిన తలంబ్రాలను దేవాలయ నిర్వాహకులు సిద్ధం చేశారు. సీతమ్మకు ధరింపజేసే మంగళసూత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మూడు పోగులు కలిగిన ఈ మంగళసూత్రంలో ఒకటి సీతమ్మ పుట్టింటి వారిది కాగా, మరొకటి అత్తగారింటి వారిది. మూడవ పోగును భక్త రామదాసు తయారు చేయించారు.కల్యాణ ముహూర్త సమయం 12.02 నిమిషాలకు వేద పండితులు వేద మంత్రాల నడుమ జీలకర్ర బెల్లంను అద్దారు. ఆ తరువాత మాంగల్యధారణ మహోత్సవం కన్నుల పండుగలా జరిగింది. భక్తుల రామ నామ స్మరణతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. సీతారాముల కల్యాణ ఘట్టం 12.40 నిమిషాలకు వైభవంగా ముగిసింది. ఈ వేడుకను చూసేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వేసవి వేడిని సైతం లెక్కచేయకుండా భక్తులు తరలిరావడం విశేషం.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, సీతారాముల ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం తరపున ఆలయ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అటు, ప్రతి సంవత్సరము టీటీడీ తరుపున పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయతీగా వస్తుంది. ఈ సందర్భంగా ముందుగా భద్రాచలం ఆలయం వద్దకు సతీసమేతంగా చేరుకున్న టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి ఆలయ సాంప్రదాయాలతో స్వాగతం పలికారు. పట్టువస్త్రాలు సమర్పించిన అనంతరం టీటీడీ ఛైర్మన్ దంపతులు సీతారాముల కల్యాణంలో పాల్గొన్నారు.

### కొందరు ఎప్పుడూ ఏడుస్తూనే ఉంటారు...
# సీఎం స్టాలిన్ పై మోదీ విమర్శలు

- మొదటి పేజి తరువాయి

ఆయన ఖండించారు. కేంద్ర ప్రభుత్వం తమిళనాడుకు భారీగా నిధులు కేటాయిస్తోందని, గత ప్రభుత్వంతో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువ నిధులు ఇచ్చామని మోదీ స్పష్టం చేశారు."కొందరు కారణం లేకుండానే ఎప్పుడూ ఏడుస్తూ ఉంటారు" అంటూ స్టాలిన్ సహా ఇతర పార్టీల నేతలపై మోదీ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదని, తమిళనాడును విస్మరిస్తోందని స్టాలిన్ చేసిన ఆరోపణలను ఆయన పరోక్షంగా తిప్పికొట్టారు.గత దశాబ్దంలో తమిళనాడు అభివృద్ధికి కేంద్రం భారీగా నిధులు కేటాయించిందని, రైల్వే ప్రాజెక్టులకు నిధులు గణనీయంగా పెంచామని మోదీ వివరించారు. తమిళనాడు అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. కేంద్రం తమకు నిధులు ఇవ్వడం లేదని స్టాలిన్ చేస్తున్న ఆరోపణలను మోదీ ఖండించారు. అభివృద్ధి చెందిన భారతదేశంలో తమిళనాడు పాత్ర చాలా గొప్పదని అన్నారు. తమిళనాడు ఎంత బలంగా ఉంటే భారతదేశం అంత వేగంగా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.

తమిళనాడు అభివృద్ధికి నిధుల కేటాయింపుపై స్పష్టతనిచ్చారు. గత ప్రభుత్వంతో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువ నిధులు కేటాయించినట్లు తెలిపారు. దశాబ్ద కాలంలో కేంద్ర ప్రభుత్వం తమిళనాడు అభివృద్ధికి గతంలో కంటే మూడు రెట్లు ఎక్కువ నిధులు కేటాయించిందని మోదీ పేర్కొన్నారు. 2014కు ముందు రైల్వే ప్రాజెక్టుకు ఏటా రూ.900 కోట్లు మాత్రమే వచ్చేవని, ఈ ఏడాది తమిళనాడు రైల్వే బడ్జెట్ రూ.6,000 కోట్లకు పైగా ఉందని అన్నారు. భారత ప్రభుత్వం ఇక్కడ 77 రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తోందని, ఇందులో రామేశ్వరంలోని రైల్వే స్టేషన్ కూడా ఉందని ఆయన తెలిపారు.

# ముంబయి ఎయిర్‌పోర్ట్‌లో వైసీపీ నేత అంజాద్ బాషా సోదరుడి అరెస్ట్



వైసీపీ నేత, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా సోదరుడు అహ్మద్ బాషాను ముంబయి ఎయిర్‌పోర్ట్‌లో అరెస్ట్ చేశారు. ఆయన కువైట్ వెళ్ళడానికి ప్రయత్నిస్తుండగా ఇమ్మిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. కడపలో నమోదైన కేసులకు సంబంధించి లుక్ అవుట్ నోటీసులు జారీ కావడంతో ఆయనను అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. అనంతరం అహ్మద్ బాషాను కడప పోలీసులకు అప్పగించారు. కడపలోని వినాయకనగర్‌లో స్థలం విషయంలో దాడికి పాల్పడినట్లు అహ్మద్ బాషాపై కేసు నమోదైంది. అంతేకాకుండా కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి, శ్రీనివాస్ రెడ్డిని దూషించినందుకు కూడా అతడిపై కేసులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో, దేశం విడిచి వెళుతుండగా ముంబయి ఎయిర్‌పోర్ట్‌లో అదుపులోకి తీసుకున్నారు. అహ్మద్ బాషాను కడపకు తీసుకువచ్చి కోర్టులో హాజరుపరచనున్నారు.

# ట్రంప్ కు వ్యతిరేకంగా అమెరికన్ల నిరసన..

- మొదటి పేజి తరువాయి

ఇదేనని అక్కడి రాజకీయ వర్గాలు తెలిపాయి. ముందుచూపు లేకుండా ట్రంప్, మస్క్ తీసుకుంటున్న నిర్ణయాల వల్ల వాణిజ్య యుద్ధాలు జరుగుతాయని ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ ఉద్యోగులను తొలగిస్తూ మస్క్ తీసుకున్న నిర్ణయంపైనా నిరసన వ్యక్తం చేశారు. 'హ్యాండ్స్ ఆఫ్!' పేరుతో దేశవ్యాప్తంగా 1,200 పైగా ప్రదేశాలలో నిరసన ర్యాలీలు నిర్వహిస్తున్నారు. 'ట్రంప్ గో బ్యాక్', 'హాండ్స్ ఆఫ్ డెమోక్రసీ', 'మస్క్ వాస్ నాట్ ఎలెక్టెడ్' వంటి నినాదాలతో వాషింగ్టన్ డీసీ, న్యూయార్క్, చికాగో, మయామీ వంటి నగరాల్లోని స్టేట్ క్యాపిటల్ భవనాలు, ఫెడరల్ కార్యాలయాల వద్ద ఆందోళనలు చేస్తున్నారు. అధ్యక్షుడు ట్రంప్ అమలు చేస్తున్న వలస వ్యతిరేక విధానాలు, టారిఫ్ ల విధింపు, మస్క్ చేతిలో ప్రభుత్వ డేటా గోప్యతపై ప్రజలు తమ ఆందోళనలను కేంద్రీకరించారు.

# ట్రంప్ టారిఫ్ ఎఫెక్ట్... ఆ ముగ్గురికి దిమ్మదిరిగింది!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త పన్నుల విధానాన్ని ప్రకటించడంతో ప్రపంచ మార్కెట్లు కుప్పకూలాయి. అపర కుబేరులు మార్క్ జుకర్‌బర్గ్, జెఫ్ బెజోస్, ఎలాన్ మస్క్ ఒక్కరోజులోనే భారీగా నష్టపోయారు. ఫోర్బ్స్ నివేదిక ప్రకారం, మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ సంపద ఒక్కరోజులో 17.9 బిలియన్ డాలర్లు (రూ.1.5 లక్షల కోట్లు) తగ్గింది. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ 16 బిలియన్ డాలర్లు (రూ.1.3 లక్షల కోట్లు), టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ 8.7 బిలియన్ డాలర్ల (రూ.74 వేల కోట్లు) నష్టాన్ని చవిచూశారు.ట్రంప్ ప్రభుత్వం వివిధ దేశాలపై ప్రతీకార సుంకాలు విధించడంతో స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులకు గురయ్యాయి. దీంతో ఇన్వెస్టర్లు ఆందోళన చెందారు. ఈ ప్రకటన వెలువడిన వెంటనే మొదట అమెరికా స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. కోవిడ్-19 మహమ్మారి తర్వాత ఇదే అతిపెద్ద ఆర్థిక పతనం అని నిపుణులు చెబుతున్నారు. పన్నుల ప్రభావం వల్ల వ్యాపార వ్యయాలు పెరగడం, ప్రపంచ వాణిజ్యం మందగించడం, సాంకేతిక రంగం పనితీరు దిగజారడం వంటి కారణాల వల్ల ఇన్వెస్టర్లు పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్నారు.

ఇతర సంస్థల వ్యవస్థాపకులు, సీఈఓల నష్టాలు

ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్ 7.4 బిలియన్ డాలర్లు (రూ.63 వేల కోట్లు) నష్టపోయారు.

మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ 774 మిలియన్ డాలర్లు (రూ.6,363 కోట్లు) నష్టపోయారు.

ల్ఫాబెట్ సహ వ్యవస్థాపకులు లారీ పేజ్, సెర్గీ బ్రిన్ వరుసగా 4.9 బిలియన్ డాలర్లు (రూ.41 వేల కోట్లు), 4.6 బిలియన్ డాలర్లు (రూ.39 వేల కోట్లు) నష్టపోయారు.

ఆల్ఫాబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ 18 మిలియన్ డాలర్లు (రూ.153 కోట్లు) నష్టపోయారు.

ఆపిల్ సీఈఓ టిమ్ కుక్ 68 మిలియన్ డాలర్ల (రూ.581 కోట్లు) నష్టాన్ని చవిచూశారు.

**అమెరికా మార్కెట్ల పతనం**

ట్రంప్ ప్రకటనతో అమెరికా మార్కెట్లు 2022 నాటి కనిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. ఎస్ అండ్ పి 500 సూచిక 275.05 పాయింట్లు తగ్గి 5,395.92 వద్ద ముగిసింది. నాస్‌డాక్ కాంపోజిట్ 1,053.60 పాయింట్లు తగ్గి 16,547.45 వద్ద ముగిసింది. డౌ జోన్స్ ఇండస్ట్రియల్ యావరేజ్ 1,682.61 పాయింట్లు తగ్గి 40,542.71 వద్ద ముగిసింది.

# బీజేపీ నేతలకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్

- మొదటి పేజి తరువాయి

శుభాకాంక్షలు తెలుపుతున్నట్టు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి, లాల్ కృష్ణ అద్వానీ వంటి దూరదృష్టి గల నాయకుల నేతృత్వంలో బీజేపీ ప్రయాణం ప్రారంభమైందని వెల్లడించారు. స్వాతంత్ర్యానంతర భారతదేశంలో ప్రజాస్వామ్యబద్ధమైన ప్రత్యామ్నాయాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ పార్టీ ఏర్పడిందని తెలిపారు. జాతీయ సేవ ప్రాతిపదికన రూపుదిద్దుకున్న ఒక ఆదర్శం, దేశవ్యాప్తంగా కోట్లాది మంది విశ్వాసాన్ని పొందిన పార్టీగా అభివృద్ధి చెందిందని కొనియాడారు. "నేడు జేపీ నడ్డా నాయకత్వంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా వ్యూహాత్మక ముందు చూపుతో, బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించింది... కేంద్రంలో వరుసగా మూడు పర్యాయాలు సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఈ శుభ సందర్భంలో, బీజేపీ జాతీయ నాయకత్వానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరికి, దేశ నిర్మాణానికి అంకితమైన కార్యకర్తలందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను" అంటూ పవన్ కల్యాణ్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

# తిరుమల శ్రీవారి సేవలో ఏపీ హోంమంత్రి

- మొదటి పేజి తరువాయి

అనంతరం హోంమంత్రి అనిత మీడియాతో మాట్లాడారు.

శ్రీరామనవమి రోజు శ్రీవారిని దర్శించుకోవడం తనకు దక్కిన అదృష్టమని ఆమె అన్నారు. అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ ముందుండాలని, రాష్ట్ర ప్రజలంతా సుఖ:సంతోషాలతో ఉండాలని తిరుమలేశుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తుందన్నారు. విజన్- 2047, పీ-4 విధానంతో రాష్ట్ర ప్రజలను సంపన్నులుగా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని చెప్పారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ దంపతుల సమక్షంలో శ్రీ సీతారామకళ్యాణం.

**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 6 :** శ్రీరామనవమి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయం ప్రాంగణంలో గల శ్రీ సీతారామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అతి వైభవంగా జరిగింది. జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ దంపతులు పెళ్ళి పెద్దలుగా పాల్గొన్నారు.శ్రీ రామనవమి సందర్భంగా కాకినాడ ఆర్మడ్ రిజర్వ్ పోలీస్ లైన్ నందు రామాలయము నందు ఎఆర్ పోలీస్ వారిచే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. సీతారాముల కళ్యాణం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది.కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ సతీ సమేతంగా పీటలపై కూర్చుని వేదం మంత్రాల నడుమ శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించారు.శ్రీ సీతారాముల వారి కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది.ఈ కళ్యాణ మహోత్సవమునకు పెద్ద ఎత్తున ప్రజలు, పోలీస్ సిబ్బంది, అధికారులు హాజరైనారు.అదనపు ఎఆర్ ఎస్పీ శ్రీనివాసరావు, కాకినాడ, పెద్దాపురం ఎస్డీపివోలు లు,ఎఆర్ డిఎస్పీ శ్రీ హరి రావు,ఎఆర్ ఇన్స్పెక్టర్లు, కాకినాడ పట్టణం ఇన్స్పెక్టర్లు, జిల్లా కార్యాలయ వివిధ విభాగాలు ఇన్స్పెక్టర్లు



కుటుంబ సమేతంగా మరియు సిబ్బంది స్థానిక భక్తులు హాజరై కళ్యాణం తిలకించారు.

# నీటి సరఫరా కాని వాటర్ ట్యాంక్





జీవించేదెలా అంటున్న గ్రామ ప్రజలు

**వై రామవరం,పెన్ పవర్, ఏప్రిల్ 6:** వారం రోజుల నుండి వాటర్ ట్యాంక్ నుండి మంచినీరు సరఫరా కాక పోవడంతో తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వివరాల్లోనికి వెళితే మండల కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న పి ఎర్రగొండ గ్రామ దుస్థితి అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో సుమారు 100 పైనే నివాసాలు ఉన్నాయని, రెండు వాటర్ ట్యాంకులు ఉన్నాయని కానీ నీటి సరఫరా కావడం లేదు అని ఆరోపిస్తున్నారు. ఊరి పై భాగాన గంగాలమ్మ గుడి దగ్గర ఉన్న వాటర్ ట్యాంక్ నుండి నీరు సరఫరా కావడం లేదని తెలిపారు. ఈ విషయం సచివాలయం సిబ్బందికి తెలిపిన ఏ విధమైన నిరోధక చర్యలు చేపట్టలేదు అన్నారు. పాత వాటర్ ట్యాంక్ నుండి కొత్తగా నిర్మించిన వాటర్ ట్యాంకు కు కనెక్షన్ ఇవ్వడంతో నీరంతా దిగువ ప్రాంతానికి వెళ్ళిపోతుందని, పై భాగాన ఉన్న తమకు ఏ విధంగా మంచినీరు సరఫరా కావడం లేదని ఆరోపిస్తున్నారు. వాటర్ ట్యాంక్ నుండి నిత్యం నీరు లీకై వృధాగా పోతుందని తెలిపారు. ఇంటి, నీటి, డ్రైనేజీ, లైబ్రరీ పన్నులు ముక్కు పిండి సచివాలయం సిబ్బంది వసూలు చేశారని, తమ సమస్యలను పట్టించుకునే నాధుడు లేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవిలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని, జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసిన సిబ్బంది పట్టించుకున్న దాఖలాలు లేవని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి మంచినీటి సరఫరాను పునరుద్ధరించగలరని వేడుకుంటున్నారు.

# సీతారాముల కళ్యాణం..ఊరురా వైభోగం





## స్వామివారికి ముత్యాల తలంబ్రాలు- పట్టు వస్త్రాలు

## పలు ఆలయాల్లో మంత్రి సుభాష్ ప్రత్యేక పూజలు

**కాజులూరు,పెన్‌పవర్,ఏప్రిల్6:** శ్రీరామనవమి కళ్యాణ వేడుకలు ఆదివారం రామచంద్రపురం నియోజవర్గంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ నియోజవర్గంలోని పలు దేవాలయాలు దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.మంత్రి కుటుంబ సమేతంగా హాజరై స్వామివారికి ముత్యాల తలంబ్రాలు,పట్టు వస్త్రాలు సమర్పంచారు.అత్యంత భక్తి శ్రద్ధలతో, రాష్ట్ర ప్రజల సుఖశాంతులు కోరుతూ పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనే భక్తి పారవశ్యంతో రామాలయాలకు విచ్చేసిన భక్తులను చిరునవ్వుతో పలకరిస్తూ,దేవాలయాలు దర్శించుకున్నారు. గ్రామాల్లో ఆలయ కమిటీ నిర్వాహకులు చలువ పందిళ్లు వేశారు. ఉదయం నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు దేవాలయాలకు పోటెత్తారు. ప్రతి ఆలయంలోనూ సీతారామ కళ్యాణాలు కమనీయంగా నిర్వహించారు.ఈ కళ్యాణ ఘట్టాన్ని భక్తులు అత్యంత వైభంగా నిర్వహించారు. భక్తులు కనులారా వీక్షించారు.ముఖ్యంగా నియోజకవర్గంలో కాజులూరు,తణుకువాడ,గొల్లపాలెం, అయితపూడి,బంధనపూడి,సత్యవాడ, వెలంపాలెం, పాతకోట గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు.ఆయా గ్రామాల్లో పాల్గొన్న మంత్రి సుభాష్ సమక్షంలో వేద పండితుల మంత్రోచ్చర ణలు,మంగళ వాయిద్యాలు నడుమ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు కమనీయంగా, కనుల పండుగగా జరిగాయి.స్వామివారికి ముత్యాల తలంబ్రాలు,పట్టు వస్త్రాలు, ప్రసాదాలు సమర్పించారు.భక్తులకు బెల్లం పానకాలు, ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమాల్లో మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం, ఆయా గ్రామాల కూటమి నాయకులు, కంచుమర్తి బాబూరావు,టేకుమూడి సత్యనారాయణ,సర్పంచులు,గ్రామ పెద్దలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఏడు వారాల వెంకన్న కళ్యాణ మహోత్సవం

## అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం జరుగుతున్నవి ఆలయ అధికారి





డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం, వాడపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ భూసమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి,దివ్య కళ్యాణ మహోత్సవములు సోమవారం నుండి అత్యంత వైభవంగా జరుగుచున్నది. ఏడువారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడితో తెలుగు రాష్ట్రం నుండే కాకుండా దూర ప్రాంతాల నుండి కూడా భక్తులు తరలివచ్చి ఆ ఏడు వారాల వెంకన్న దేవుని దర్శించుకుని దివ్య ఆశీస్సులు పొందుతున్నారు. ఏడువారాల చందన వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి వేలాదిగా వచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకుని ఆలయ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. చందన వెంకటేశ్వర స్వామి దివ్య కళ్యాణం మహోత్సవములు సోమవారం చైత్రశుద్ధ దశమ తెల్లవారుజామున నాలుగు గంటల నుండి శ్రీ స్వామి వారికి మేలుకొలుపు, నిత్యార్చన, నిత్యబలిహరణ, బాలభోగ నివేదన, నీరాజన మంత్రపుష్పములు, అనంతరం శ్రీ స్వామి వారి దర్శనములు. విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, దీక్షాధారణ, అంకురార్పణ, వాస్తుపూజ, అగ్నిప్రతిష్ఠాపన, ధ్వజారోహణ, బలిహరణ, నీరాజన మంత్ర పుష్పములు, స్వామి వారి ప్రసాదాలు అందజేయడం జరుగుతుందని ఆలయ అర్చకులు ఖండవల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యులు తెలిపారు. కళ్యాణ మహోత్సవం తిలకించడానికి వచ్చిన భక్తులకు ఆలయ ప్రాంగణంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాటు చేస్తున్నామని ఏప్రిల్ నెలలో మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకుని చల్లవ పందుల్లు, భక్తుల దాహద దప్పిక తీర్చడానికి వాటర్ కూలర్లు ఏర్పాటు చేశామని ఆలయ ఉప కమిషనర్ నల్ల చక్రధర్ రావు, తెలిపారు. ఆలయ పరిసర ప్రాంతాలలో ఇటువంటి అసాంఘిక కార్యక్రమాలు చోటు లేకుండా రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఆత్రేయపురం ఎస్ఐఎస్ రాము తమ సిబ్బందితో ఆలయవంతుట వలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



# రైతులను, వ్యవసాయాన్ని గాలికి వదిలేసిన జగన్: రాష్ట్ర మంత్రి నిమ్మల

## వైసిపి ఐదేళ్ల పాలనలో వ్యవస్థలు నిర్వీర్యం





**పెనుమంట్ర పోడూరు పెన్ పవర్ ఏప్రిల్- 5 :** రైతులను వ్యవసాయాన్ని పూర్తిగా గాలికి వదిలేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని,
రైతులను పట్టించుకోలేని వైసీపీ నాయకులను నిలదీయుండని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పోడూరు మండలం పెనుమదం గ్రామంలో శనివారం ఒకే రోజున రూ 1.26 కోట్లతో పంట కాలవలు, డ్రైన్ల వెంబడి నాలుగు రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కాలువల వెంబడి స్వయంగా మోటార్ సైకిల్ నడుపుకుంటూ రైతులు, కూటమి నాయకులతో కలిసి వెళ్లారు.ఆయా ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ప్రజలు మహిళలు మంత్రి రామానాయుడుకు స్వాగతం పలికారు. పూల వర్షం కురిపించి బాణాసంచా కాల్చారు. మంత్రి రామానాయుడు భూమి పూజ జరిపి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల పాలనలో సాగునీటి వ్యవస్థను, రైతులను గాలికి వదిలేసాడు అన్నారు.
పంట కాలువలు, మురుగు కాలువలలో ఒక తట్ట మట్టి పూడిక తీత పనులు నోచుకోలేదన్నారు.
లాకులు, షట్టర్స్, డోర్స్, రోప్స్ వంటి వాటికి మరమ్మత్తులు మాట అటుంచి కనీసం గ్రీజు వంటి మెయింటినెన్స్ కూడా చేయలేకపోయారు.
చంద్రబాబు సాగునీటి వ్యవస్థను గాడిలో పెట్టి రైతాంగానికి మేలు జరిగే పనులను చేపడుతున్నారనీ మంత్రి రామానాయుడు తెలిపారు.జగన్ లస్కర్లకు జీతాలు ఎగ్గొడితే చంద్రబాబు జీతాలు ఇచ్చి ఆదుకున్నారన్నారు .
జగన్ రైతు భరోసా పేరుతో రైతులను మోసం చేయగా నేడు చంద్రబాబు అన్నదాత సుఖీభవ కింద 20 వేలు కూటమీ ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమాల్లో పెనుమదం సర్పంచి తానేటి బాబురావు, టిడిపి గ్రామ అధ్యక్షుడు కదలి ఆంజనేయులు, నూటికుర్తి శ్యాంబాబు, టిడిపి పెనుమాదం కన్వీనర్, నీటి సంఘం అధ్యక్షుడు దేవరపు దొరబాబు, ఎంపీపీ సుమంగళి, ఎంపీటీసీ సభ్యుడు మానేపల్లి శ్రీధర్, టిడిపి వ్యవసాయ కమిటీ జిల్లా కార్యదర్శి రాచకొండ విశ్వనాథం (పెదబాబు), డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ చైర్మన్ దేవల్ల రామకోటి మోహన్, సిహెచ్ వెంకట నరసింహారావు, మాజీ ఎంపీపీ దాసరి రత్నరాజు, వద్దిపర్రు సర్పంచ్ వడ్లపాటి రాజేంద్రప్రసాద్, వద్దిపర్రు మాజీ ఎంపీటీసీ సభ్యుడు శీలం శ్రీనివాస్, టిడిపి కన్వీనర్లు బోసు పాముల నాగరాజు, తంగేళ్ల సత్యనారాయణ, గెద్దాడ రాంబాబు, జక్కం శెట్టి నాగరాజు, పాల నాగలక్ష్మి, దేవరపు పద్మ, బాల వరలక్ష్మి, బిజెపి నాయకులు కుసుమే ఆడమ్స్, నీటి సంఘం డైరెక్టర్ బొక్కా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధాంతాలకు అనుగుణంగా పార్టీని బలోపేతం చేయాలి...





**ఎమ్మెల్యే నల్లమిల్లి ....**

**అనపర్తి,పెన్ పవర్,ఏప్రిల్ 6 :** సిద్ధాంతాల పునాదులపై నిర్మాణమై తదనుగుణంగా ప్రజారంజకమైన పాలన సాగిస్తున్న భారతీయ జనతా పార్టీని సిద్ధాంతాలకు లోబడి ప్రతి కార్యకర్త పనిచేయాలని తద్వారా పార్టీని బలోపేతం చేయాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆదివారం అనపర్తి మండలం రామవరం పంచాయతీ సెంటర్లో ఏర్పాటుచేసిన భారతీయ జనతా పార్టీ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో మండల శాఖ కర్రి బుల్లి రెడ్డి, పార్టీ అధికార ప్రతినిధి మల్లిడి సురేందర్ రెడ్డి, కుతుకులూరు సర్పంచ్ గొల్లు హేమ తులసి, గిరడా గంగా భవాని, నల్లమిల్లి గోపాలకృష్ణారెడ్డి, చింత సురేష్ రెడ్డి, దత్తుడు శ్రీను, నూతిక బాబురావు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఇన్చార్జి ఎంపీడీవో గా బాపన్న దొర



**వై రామవరం, పెన్ పవర్, ఏప్రిల్ 6:** వై.రామవరం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కె.బాపన్న దొర బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఉన్న ఎంపీడీవో రవి కిషోర్ దీర్ఘకాలిక సెలవు పై వెళ్లడంతో, ఆయన స్థానంలో ఏవోగా విధులు నిర్వహిస్తున్న కే.బాపన్న దొరకు ఇన్చార్జి ఎంపీడీవో గా అధికారికంగా జడ్పీ సీఈవో బాధ్యతలు అప్పజెప్పినట్లు తెలిసింది. ఈ విషయమై ప్రస్తుత ఎంపీడీవో బాపన్న దొర ను వివరణ కోరగా రవి కిషోర్ ఈనెల 4వ తేదీ నుండి దీర్ఘకాలిక సెలవు పై వెళ్ళారని, ఎప్పుడు వచ్చేదో తెలియదని అన్నారు.

## కోదండరాముడికి పట్టువస్త్రాలు సమర్పించిన యమ్ యల్ ఏ



**ధర్మాజీగూడెం, పెన్ పవర్, ఏప్రిల్:6:**ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం ధర్మాజీగూడెం
కోదండరాముడు కు పట్టు వస్త్రాలు సమర్పించిన చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్,శ్రీరామ నవమి సందర్భంగా ధర్మాజీగూడెంలో పడమట కోదండ రామాలయంలో రాములు వారి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పట్టు వస్త్రాలు సమర్పించారు,
అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు

## శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న చింతమనేని



**దెందులూరు, పెన్ పవర్, ఏప్రిల్:6:**ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గంలో గ్రామ గ్రామాన ఘనంగా జరుగుతున్న శ్రీరామనవమి వేడుకలు,పెదవేగి మండలం దుగ్గిరాల గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద జరుగుతున్న శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొని పానకం తయారీ కోసం బెల్లం స్వయంగా మధనం చేసి పానకం తయారీ కార్యక్రమంలో పాల్గొన్న దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్
అనంతరం దెందులూరు నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో జరుగుతున్న శ్రీరామనవమి వేడుకల లో స్థానిక కూటమీ నాయకులతో కలిసి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, పాల్గొని భక్తులందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఏలూరులో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు





**ఏలూరు పెన్ పవర్ ఏప్రిల్ 6:** ఏలూరు నగరంలో పలు దేవాలయాల్లో శ్రీరామనవమి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి ), ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు పాల్గొని శ్రీరాముడి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ రాముడి జీవితం తరతరాలకు ఆదర్శనీయమని అన్నారు. శ్రీరాముడు ఎన్ని కష్టాలు ఎదురైనా ధర్మాన్ని వీడలేదని శ్రీరాముని మార్గం ప్రతి ఒక్కరికి అనుసరణీయమన్నారు. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఏలూరులోని పాండురంగ థియేటర్ వద్ద ఉన్న శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయంలో,మారుతి నగర్ కాలనీలోని దాసాంజనేయ స్వామి ఆలయంలో,వెంకటాపురం పంచాయతీ శ్రీ రామా నగర్ కాలనీ లో సువర్చలా సహిత శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో, మాదేపల్లి లోని అభయాంజనేయ స్వామి ఆలయం లో, 40 వ డివిజన్ కొత్తపేటలో శ్రీ రామ మందిరం లో 35 వ డివిజన్ గానుగుల పేటలో రామాలయం,షిర్డీ సాయిబాబా మందిరం లో న్యూ ఫిష్ మార్కెట్ లో ఉన్న భక్తాంజనేయ స్వామి ఆలయం లో తూర్పు వీధిలోని ఓం నమః శివాయ శ్రీ రామ మందిరం లో సాయి నగర్ లోని అభయాంజనేయ స్వామి ఆలయం,గణేష్ కాలనీ లోని దాసాంజనేయ స్వామి ఆలయం శివ నగర్ లోని రామ భక్తాంజనేయ స్వామి వారి ఆలయాలను ఆలయ అభివృద్ధి కమిటీ వారి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే బడేటి చంటి, ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు తో కలిసి కళ్యాణం ఉత్సవాలను తిలకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆ జానకి వల్లభుడి ఆశీస్సులు తెలుగు ప్రజలు అందరిపై సదా ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో జీవించాలని, శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల కార్యకర్తలు, నాయకులు,ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఉత్సవ కమిటీ ఆర్గనైజర్లు, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు,భారీ సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఎం ఆర్ ఎం నార్త్ జోన్ కన్వీనర్ గా మీర్జాఫర్ అలి

**చింతలపూడి : పెన్ పవర్ ఏప్రిల్ 6:**
ఆర్ఎస్ఎస్ లో భాగమైన ముస్లిం రాష్ట్రీయ మంచ్ ఆంధ్రప్రదేశ్ లోని నార్త్ జోన్ కన్వీనర్ గా సయ్యద్ మీర్జాఫర్ అలినీ నియమించడం జరిగింది, నార్త్ జోన్ కన్వీనర్ గా ఎన్నికైన మీర్జాఫర్ అలి మన చింతలపూడి మండలం రాఘవపురం గ్రామానికి చెందిన వ్యక్తి కావడం సంతోషం మీర్జాఫర్ అలీ గ్రామం లో ఏ సమస్య ఉన్న ముదుండి, నలుగురిని కలుపుకుంటూ నవ్వుతు పద్ధతిగా ఉండే వ్యక్తి అని బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ అన్నారు ఈ కార్యక్రమంలో మీర్జాఫర్ అలి ను అసెంబ్లీ కన్వీనర్, వరప్రసాద్ మండల ప్రెసిడెంట్, మణికుమార్ మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపి మీర్జాఫర్ అలీని ముస్లిమ్ నార్త్ జోన్ కన్వీనర్ గా ఎన్నికోవడం గమనార్హం అని కొనియాడారు



# త్వరలో డిఎస్సీ నోటిఫికేషన్

**ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్**



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, ఏప్రిల్ 6:** ఈ వారంలో కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించనున్నట్లు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ అన్నారు. ఆదివారం జీలుగుమిల్లిలో జి ఎస్ ఎం కాంప్లెక్స్ నందు మాట్లాడుతూ ఉపాధ్యాయ పోస్టులు 16347 భర్తీ చేయనున్నారు. అవకతవకల్లు ఆస్కారం లేకుండా నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యాశాఖ అధికారులు కసరత్తు చేసి నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా లేపాక్షి ఉత్సవాలలో ప్రభుత్వం కానుకలు ప్రకటించిందని అన్నారు. గత సంవత్సరం 5.5 కోట్లు లాభాలు వచ్చాయన్నారు. లేపాక్షి లో ఉద్యోగులకు 32.42 లక్షలు ఇన్సెంటివులు మంజూరు చేసిందని అన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరామనవమి సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సీతారాముల దీవెనలతో ప్రజలందరూ సకల శుభాలు కలగాలని కోరారు. ప్రజలందరికీ సీతారాముల అనుగ్రహం లభించాలని ఆయన ఆకాంక్షించారు.

## వాడ వాడల శ్రీరాముల వారి కళ్యాణ వేడుకలు



**వై.రామవరం, పెన్ పవర్, ఏప్రిల్ 6 :** శ్రీరామ నవమి సందర్భంగా వాడవాడల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మండలంలో పలు గ్రామాలలో ఉన్న రామాలయాలలో సీత, రాముల వారి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రామాలయం ఆవరణలో సీతారాముడు లక్ష్మణుడు ఆంజనేయస్వామి ఉన్న చిత్రపటంతో కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం అనంతరం వడపప్పు,పానకం, ప్రసాదం ను భక్తులకు పంపిణీ చేశారు.

## జగ్గంపేటలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు





**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 6:** శ్రీరామనవమి వేడుకలు ఆదివారం జగ్గంపేట మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల గ్రామాల్లో రామాలయాలను సుందరంగా అలంకరించారు. ఉదయం నుంచి సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగ్గంపేటలోని గెద్దపేట రామాలయంలో తాళ్లపూడి సూరిబాబు, సుబ్బలక్ష్మి దంపతులు పీటలపై కూర్చోగా పురోహితులు మామిళ్ళపల్లి అయ్యప్ప సీతారాముల వారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని కళ్యాణం తిలకించారు. ఈ సందర్భంగా భక్తులకు పానకం, విసనకర్రలు పంపిణీ చేశారు. అనంతరం గెద్దపేట రామాలయం వద్ద భారీ అన్నసంతర్పణ నిర్వహించారు. జగ్గంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఈ కార్యక్రమానికి హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు.

## సీతారాముల కళ్యాణం చూతము రారండి...

**రామవరం లో కళ్యాణ కర్తలుగా వ్యవహరించిన మనోజ్ రెడ్డి దంపతులు.**



**అనపర్తి,పెన్ పవర్, ఏప్రిల్ 6:** సీతారాముల కళ్యాణం చూతము రారండి చూచువారులకు సూడముచ్చటట ఆ మహనీయుల కళ్యాణాన్ని లోక కళ్యాణం గా భావించిన భక్తులు ఊరు వాడ అనే భేదం లేకుండా ఆకాశమంత పందిరి వేసి భూదేవి అంత అరుగేసి పెళ్లి పీటలపై రాములవారిని సీతాదేవిని అధిరోహింప చేసి జరిపించిన నయనానందకరమయ్యాయి. స్వామి వారి కళ్యాణం పేరుతో గ్రామాలలో అయిదారుచోట్ల ఆయా రామాలయాల వద్ద కళ్యాణ మండపాలు ఏర్పాటు చేసి అద్భుతానందంతో కళ్యాణ మహోత్సవాలు నిర్వహించారు. అనపర్తి నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో హైందవుల సనాతన ధర్మం లో భాగంగా ఈ క్రతువును తమ క్రతువుగా భావించిన ప్రజలు కన్నుల పండుగ నిర్వహించారు. రాముల వారి కళ్యాణం నిర్వహించడానికి తాము కర్తలుగా ఉంటామంటే, తాము కూడా కర్తలుగా ఉంటామంటూ
ముందుకొచ్చిన ప్రజలు స్వామివారి కళ్యాణ క్రతువును అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ కృతవు ఒకపక్క జరుగుతుండగా మరోపక్క స్వామివారికి వడపప్పు, బెల్లం పానకాలను వితరణ చేయడం జరిగింది. అనపర్తి మండలం రామవరం గ్రామంలో సత్యవతి మూలారెడ్డి కాలనీలో కొలువుతీరిన సీతారామచంద్రమూర్తి ఆలయంలో ఆదివారం అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తనయుడు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి సుమేగా దంపతులు రాములు వారి కళ్యాణానికి కర్తలుగా వ్యవహరించి కళ్యాణ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనపర్తి మండలంలోని అన్ని గ్రామాలలో అధికార ప్రతిపక్ష, వర్గ వర్ణ మనే భేదం లేకుండా సీతారాముల కళ్యాణోత్సవంలో అందరూ పాల్గొన్నారు. గ్రామాలలో అయితే ఆ సుందర దివ్యమూర్తి కళ్యాణానికి అందరూ పెద్దలుగా వ్యవహరించి జయప్రదం చేశారు.

## అంగరంగ వైభవంగా సీతా రాముల వారి కల్యాణం

- చింతూరు ఐ.టి.డి.ఎ పి.ఓ.అపూర్వ భరత్
- సీతారాముల కల్యాణం కు పట్టు వస్త్రాలు అందజేత






**వి.ఆర్.పురం పెన్.పవర్.ఏప్రిల్.6:**మండలంలోని శ్రీ రామగిరి గ్రామంలో వెలసియున్న రెండవ భద్రాద్రిగా పేరుగా యించిన సీతారాముల వారి కల్యాణం తిలకించేందుకు ఆదివారం ఆంధ్ర,తెలంగాణ ఒరిస్సా,మధ్య ప్రదేశ్,రాష్ట్రాల నుండి ఆధిక సంఖ్యలో భక్తులు రావడంతో సీతారాముల వారి కల్యాణం ప్రాగణం కళకళ లాడింది.చింతూరు ఐ.టి.డి.ఎ.పి.ఓ అపూర్వ భరత్,సీతారాముల వారి కల్యాణంకు పట్టువస్త్రాలు అందజేశారు.అనంతరం ఆలయ అర్చకులు సౌమిత్రి పురుషోత్తమా చార్యులు ద్వారా భక్తుల సమక్షంలో వేదమంత్రాలతో సీతారాములవారి కల్యాణం అంగ రంగ వైభవంగా నిర్వహించారు.భక్తులందరూ భక్తిశ్రద్ధలతో తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు.శ్రీ రామనవమి పండుగకు వచ్చి పోయే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ వారు,అన్ని ఏర్పాటు చేశారు.స్థానిక పోలీసు సిబ్బంది.బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,మండల ప్రజా ప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు మండల ప్రజలు దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పోలీసు సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు.

## చెట్టున్నపాడులో సీసీ రోడ్డుకు ప్రారంభోత్సవం



**ఏలూరు పెన్ పవర్ ఏప్రిల్ 6 :** ఉంగుటూరు నియోజకవర్గం భీమడోలు మండలం చెట్టున్నపాడు గ్రామం ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును శనివారం ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల
ధర్మరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడానికి ప్రాధాన్య మిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జల్లూరి వెంకట నరసమ్మ, ఉప సర్పంచ్ పెనుమత్స విజయదుర్గ, టిడిపి నాయకులు సిరి బత్తిన వీర వెంకట సత్యనారాయణ(కొండబాబు), జనసేన మండల పార్టీ నాయకులు మదన్, టిడిపి మాజీ జెడ్పిటిసి కరణం పెద్దిరాజు, ఆగడాల లంక పంచాయతీ కార్యదర్శి సోములు, చె ట్టున్నపాడు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు మెంబర్లు, గ్రామ సొసైటీ సభ్యులు, కూటమి పార్టీల నాయకులు, గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది, ఆరోగ్యశాఖ, అంగన్వాడి, ఉపాధి హామీ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం, మౌలిక వసతుల కల్పనకు కృషి



**ఏలూరు వెన్ పవర్ ఏప్రిల్ 6 :** ప్రజా సంక్షేమం మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందని ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు అన్నారు. ఉంగుటూరు నియోజకవర్గం భీమడోలు మండలం పొలసానిపల్లి గ్రామంలో పంచాయతీ నిధులతో నిర్మించిన అంతర్గత గ్రావెల్ రోడ్డును శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఉపాధి హామీ నిధులు రూ. 13 లక్షలతో సీసీ రోడ్డు పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. గ్రామంలో హిందూ స్మశాన వాటికలో బోర్ వెల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గ్రామ సర్పంచ్ అసినీ బేగం, కూటమి నాయకులు, కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శి యు.వి జయ రామకృష్ణంరాజు, వార్డ్ సభ్యులు, సచివాలయ సిబ్బంది, ఆరోగ్యశాఖ, అంగన్వాడి, ఉపాధి హామీ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కిడ్నీ బాధితురాలికి చేయూతనిచ్చి దాతృత్వం చాటుకున్న రాము శ్రీను.



**ఏలేశ్వరం, పెన్ పవర్, ఏప్రిల్ 6:** ధర్మవరం గ్రామానికి చెందిన కిడ్నీ బాధితురాలికి, ఏలేశ్వరం గ్రామం నందివీధికి చెందిన రాము శ్రీను చేయూతనిచ్చి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. శ్రీను తన పెద్ద కుమార్తె పుట్టినరోజు సందర్భంగా అందరిలా బంగారం కొందాం, విలువైన వస్తువులు కొందాం, పుట్టినరోజుకు వేడుకలు చేద్దాం అనుకోలేదు. అందరికంటే భిన్నంగా ఆలోచించాడు. కార్ డ్రైవర్ గా పనిచేసే రాము శ్రీను ఎలియాస్ జుల్పాల శ్రీను తన కష్టార్జితంతో కూడా పెట్టిన సొమ్మును స్వచ్ఛంద సేవా కార్యక్రమానికి వినియోగించాలని ఆలోచించాడు.

స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో ముందుండే రాము శ్రీను తన ప్రథమ కుమార్తె భువనేశ్వరి 18వ పుట్టినరోజు పురస్కరించుకొని ధర్మవరం గ్రామానికి చెందిన కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఓ బాధితురాలకు చిరు సాయాన్ని అందించారు. పబ్లిసిటీ ఆశించని రాము శ్రీను ఫోటోలు వద్దన్న అన్న. ఇవి చూసిన దాతలు తప్పనిసరిగా ఆమెకు దాతలు సహాయం చేసే అవకాశం ఉందని అధికార్ న్యూస్ ఏపీ ఎండి అధికార్ సూచనతో ఫోటోలకు అంగీకరించారు. ప్రతి సంవత్సరం రాము శ్రీను కుమార్తెలు భువనేశ్వరి, కీర్తన, కుమారుడు కార్తీక్ సాయి మణికంఠ పుట్టినరోజులు జరుపుతూ ఏదో స్వచ్ఛంద కార్యక్రమాన్ని చేసే ఆలోచన తనది. ఈరోజు (ఆదివారం) తన కుమార్తె భువనేశ్వరి పుట్టినరోజు కు ఇటీవల వాట్సప్ గ్రూపులో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఆమెను ఆదుకోండి అంటూ వచ్చిన మెసేజ్లను చూసి ఏలేశ్వరం నుండి ధర్మవరం వెళ్లి ఈ యొక్క బాధితురాలి కుటుంబానికి ధైర్యాన్ని చెప్పి ఏ సమస్య వచ్చినా మీ వెంట మేమున్నామంటూ ధైర్యాన్ని ఇచ్చి కొంత సొమ్మును వారికి ఇచ్చి సాయం అందించారు. ఈ కార్యక్రమంలో అధికార్, రాము శ్రీను టీం సభ్యులు పంపన సూరిబాబు, కడలి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గోకవరం , పెన్ పవర్, ఏప్రియల్ 06 :** భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం మండల కేంద్రం గోకవరంలో ఘనంగా నిర్వహించారు. బిజెపి సీనియర్ నాయకులు ఏపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ సత్తి వెంకటరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు రైల్వే బోర్డ్ మెంబర్ బత్తుల వెంకన్న బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి మట్టా మంగరాజు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మట్ట మంగరాజుమాట్లాడుతూ 1980లో ఏప్రిల్ 6వ తారీఖున పార్టీ ఆవిర్భవించి అంచెలంచెలుగా ఎదిగి దేశంలోనే అతిపెద్ద పార్టీగా వరుసగా విజయాలు సాధిస్తూ దేశ చరిత్రలో అనేక సంచలనాత్మక దృఢ నిర్ణయాలు తీసుకుని దేశాన్ని ముందుకు నడిపిస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు ఉంగరాల ఆది విష్ణు మాట్లాడుతూ బిజెపి ఒక విలక్షణమైన పార్టీ అని ఈ పార్టీలో ఉన్నత స్థానానికి ఎదగాలి అంటే నిబద్ధత, క్రమశిక్షణ, విధేయత, ముఖ్యమని పార్టీ పట్ల అంకితభావంతో పనిచేసే నాయకులకు పదవులు వాటి అంతట అవే వెతుక్కుంటూ వస్తాయని అందుకు ఉదాహరణ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో నిబద్ధతగల నాయకుడిగా పని చేసిన సోము వీర్రాజు పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షులుగా జాతీయ కార్యవర్గ సభ్యులుగా గతంలో ఒకసారి ఎమ్మెల్సీగా పనిచేసి పార్టీకి విస్తృతంగా సేవలు అందించిన ఫలితంగా తాజాగా మళ్లీ ఎమ్మెల్సీ పదవి ఆయనను వరించిందని అన్నారు .అదేవిధంగా సుమారు నాలుగు దశాబ్దాలుగా పార్టీకి సేవలందించిన మట్ట మంగరాజును రాష్ట్రస్థాయి కార్పొరేషన్ డైరెక్టర్ పదవి వరించిందని ఈ పార్టీలో వారసత్వ రాజకీయాలకు అనువంశిక పాలనకు తావు లేదని కష్టపడి పని చేసే వారికి నిబద్ధత కలిగిన వారికి క్రమశిక్షణ కలిగిన వారికి గుర్తింపు గౌరవం లభిస్తాయని చెప్పడానికి సోము వీర్రాజు ,మట్ట మంగరాజు లను పదవులు వరించడమే నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జగ్గంపేట నియోజకవర్గం కో కన్వీనర్ కోన సురేష్, జగ్గంపేట నియోజకవర్గ బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ కాకి మణికంఠ మండల బిజెపి అధ్యక్షుడు ఇనకోటి బాపన దొర, మండల బిజెపి మాజీ అధ్యక్షుడు ముక్క శ్రీను, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ముప్పిడి నాగేశ్వరరావు, ముమ్మిడివరపు రామకృష్ణ, కుసుమంచి నాగేశ్వరరావు, పిల్లా సత్యనారాయణ, పిల్ల గంగాధరం, కటకం బూరయ్య, మండిగ వెంకన్న దొర, ఏగి సాంబశివ, ఏగిదుర్గాదేవి, పసల గణేష్, లంక సత్తిబాబు, వలసాల చెన్నారావు, దేశాల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## కమనీయమైన కల్యాణం





**వెలేరుపాడు,పెన్ పవర్,ఏప్రిల్ 6:**కల్యాణం కమనీయం,కన్నుల పండుగగా వాడవాడలా రాములోరి కల్యాణం చేశారు.భక్తి మార్గంలో రామ భక్తులు పరవశించారు.ఏ చిన్న గ్రామమైనా రామనామం జపించి పానకాలు పంచి, అన్న దానం చేసి భక్తిని చాటారు.వెలేరుపాడు మండలంలోని శివకాశీ పురం శివాలయంలో వైభవోపేతంగా రాముని కల్యాణం జరిగింది.పచ్చని పందిట్లో వేద పండితులు అభిజిత్ లగ్న ముహూర్త సమయంలో రాములోరికి జీలకర్ర బెల్లం పెట్టి కల్యాణం జరిపించారు.ఈ కల్యాణాన్ని భక్తులు అధిక సంఖ్యలో తిలకించారు.అనంతరం అన్న ప్రసాదాలు స్వీకరించారు.

## ఏలేశ్వరం పట్టణంలో రామభక్తుల శోభాయాత్ర.





**ఏలేశ్వరం, పెన్ పవర్, ఏప్రిల్ 6:** స్థానిక నగర పంచాయతీ లో పలు వీధుల్లో నెలకొన్న శ్రీరాముని ఆలయాల్లో ఆదివారం శ్రీరామనవమి ఉత్సవాలు భక్తులు ఘనంగా నిర్వహించారు.హైందవ సమాజంలో ముఖ్యమైన పర్వదినాల్లో శ్రీరామనవమి ఒకటి. రామాలయాల్లో రాములోరి కళ్యాణ మహోత్సవ అనంతరం రామభక్తులు పెద్ద ఎత్తున శోభాయాత్ర నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ నాయకులు గట్టు వెంకటరమణ, హైందవ సమాజం నాయకులు మెలిపాక నాగేంద్ర ల ఆధ్వర్యంలో రామభక్తులు పెద్ద ఎత్తున ఈ శోభాయాత్రలో పాల్గొన్నారు. స్థానిక లింగంపర్తి రోడ్డు సత్తెమ్మ తల్లి గుడి వద్ద నుండి ప్రారంభమైన రామ భక్తుల శోభాయాత్ర షిరిడి నగర్, బాలాజీ చౌక్ మీదుగా అంబేద్కర్ నగర్ రామాలయం, దిబ్బల పాలెం రామాలయం వద్దకు చేరుకుంది. రామాలయం వద్ద గోన అప్పలరాజు ఆధ్వర్యంలో మహిళలు శోభాయాత్రకు మంగళహారతి ఇచ్చి ఆహ్వానం పలికారు. అనంతరం పల్లపు వీధి రామాలయం, నెయిలిపేట రామాలయం, పైడి మల్లమ్మ గుడి వీధి రామాలయం నుండి లింగవరం కాలనీ చేరింది. ఈ శోభాయాత్రలో భజన శక్తి సంఘాలు, రామ భక్తి సమాజ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని రామనామ సంకీర్తనలు చేశారు. కాషాయం జండాలు జైశ్రీరామ్ నినాదాలతో నగరమంతా మార్మోగింది. ఈ కార్యక్రమంలో గూనాపు అశోక్, బద్దుకుండి సత్యనారాయణ, గొల్లపల్లి త్రినాథ్, పెచ్చెట్టి కృష్ణ, నూకల సుబ్రమణ్యం, స్వర్ణ పూడి శ్రీనివాసరావు, పాబోలు వెంకటేశ్వర్లు, ముచ్చర్ల రమేష్, భక్తులు పాల్గొన్నారు.

## యమ్ యల్ ఏ చొరవతో వెలమపేటకి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మంజూరు



**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:6:**చింతలపూడి పట్టణం వెలమపేట వాసులు గత కొద్దీ సంవత్సరాలుగా లోవాల్టేజ్ సమస్యతో ఇబ్బంది పడటం జరుగుతుంది, ఈ విషయాన్ని స్థానిక శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ ద్రుష్టి కి తీస్కునిరాగా ఆయన వెంటనే స్పందించి సంబంధిత విద్యుత్ అధికారూలతో మాట్లాడి తక్షణమే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయించడం జరిగింది, కొద్దీ రోజులలో వర్క్ పూర్తి చేసి కాలనీ లో ఎటువంటి లో వాల్టెజ్ సమస్య తలేత్తకుండా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు,
తమ గోడు చెప్పగానే వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ కి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలియజేసారు

## దాసు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హైందవ ర్యాలీ



**జీలుగుమిల్లి, పెన్ పవర్ ,ఏప్రిల్ 6 :** జీలుగుమిల్లిలో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా స్థానిక దాసు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జై శ్రీరామ్ అంటూ నినాదాలతో హైందవ బైక్ ర్యాలీ ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా సంఘం నాయకులు పాముల వరప్రసాద్, నేలటూరి సత్యం మాస్టర్ మాట్లాడుతూ సత్యం, ధర్మం, నిబద్ధతలో మార్గదర్శకుడైన శ్రీరామచంద్ర ప్రభు ప్రపంచానికి ఆదర్శ పురుషుడని కొనియాడారు. శ్రీరామ అనే మధురమైన పదం ప్రపంచంలో మరేదీ లేదన్నారు. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన శ్రీరామనవమిని ప్రతి హిందువు ఘనంగా జరుపుకుని గర్వంగా జీవించాలి అన్నారు. అంతకు ముందు తాటి ఆకులగూడెం, జీలుగుమిల్లి శ్రీ కోదండ రామాలయంలో నవమి ఉత్సవాల్లో పాల్గొన్నారు. అనంతరం జనసేన ఉమ్మడి జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ ను కలసి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గెడ్డం వీరబాబు, భూషి మధుబాబు, చెటగో%ఎ%పం నరసింహారావు, దాస్యం నవీన్, బట్టు గోపి, కోరం చెన్నకేశవులు, విద్యాసాగర్ వీర్నాల తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణం మహోత్సవం వాడవాడలా ఘనంగా

# శ్రీరామ గౌడసంఘం పెద్దలకు ఘన సత్కారం







**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 6:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామ మెయిన్ రోడ్ లో వేంచేసియున్న శ్రీరామ సీత సమేతంగా కొలువు ఉన్న ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు ఆది వారం ఘనంగా నిర్వహించారు . సీతారామ కళ్యాణ మహోత్సవం అయినవిల్లి నాగు దంపతులు పూజా కార్యక్రమం లో పాల్గొని ఎంతో చక్కగా భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం గ్రామ ఊరేగింపులో సీతారాముల పల్లకిపై గ్రామ వీధుల్లో విహరిస్తూ భక్తులను ఆశీర్వచనాలు అందించారు . అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం గౌడ సంఘ పెద్దలను ఆలయ అధ్యక్షులు అత్తిలి వెంకట్ దుస్సాలులతో సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ శ్రీరామనవమి పరిష్కరించుకుని సంఘం పెద్దలను గౌరవించుకోవడం చాలా సంతోషదాయకంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన బిజెపి పార్టీ జెండా రెపరెపలాడాలి: రామ్ కుమార్.



**ఏలేశ్వరం, పెన్ పవర్, ఏప్రిల్ 6:** గ్రామ గ్రామాన బిజెపి పార్టీ జెండా రెపరెపలాడాలని జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్ పార్టీ శ్రేణులకు ఆదివారం పిలుపునిచ్చారు. మండల మరిది యర్రవరం గ్రామంలో 45వ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. 57వ బూత్ అధ్యక్షులు గొడుగు నల్లబ్బాయి బిజెపి పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా జిల్లా పూర్వ అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్, ఉపాధ్యక్షుడు ఉమ్మిడి వెంకట్రావు విచ్చేశారు. ఈ సందర్భంగా చిలుకూరి రాంకుమార్ మాట్లాడుతూ బిజెపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలను బిజెపి జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించడం సంతోషించే విషయం అన్నారు. గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,శక్తి వంచన లేకుండా పార్టీ కోసం పనిచేయాలని ఆయన అన్నారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మిడి వెంకట్రావు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ప్రతి గ్రామంలోనూ పండగ వాతావరణం నెలకొందని,భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రూరల్ అధ్యక్షుడు నీలి సురేష్,పూర్వపు అధ్యక్షుడు కూరాకుల రాజా,యువ మోర్చా అధ్యక్షుడు గరికినాగు బిజెపి పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 6:** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం మండల కమిటీ అధ్యక్షురాలు పుట్టపల్లి నీలాలమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

పాత గంగవరం వద్ద భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఎగరవేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీరామనవమి రోజు భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడం గర్వకారణంగా ఉందని అవి కొనియాడారు. కార్యకర్తలు నాయకులు అందరూ బూత్ స్థాయి నుండి కష్టపడి పని చేయాలని అన్నారు. యావత్ భారతదేశం లో భారతీయ జనతా పార్టీ అతి పెద్ద పార్టీగా ఎదిగిందన్నారు. నరేంద్ర మోడీ స్ఫూర్తితో ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని కోరారు. మోడీ చేస్తున్న పథకాలను ప్రతి ఒక్క కార్యకర్త ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని ఆమె సూచించారు. భవిష్యత్తులో అందరి పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. అనంతరం భారత్ మాతాకీ జై నరేంద్ర మోడీ నాయకత్వం వర్ధిల్లాలి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శి కుంజం వెంకటేశ్వర్లు దొర,మండల ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి సూర్యచంద్ర,జిల్లా ఉపాధ్యక్షులు నరమల శ్రీను,మాజీ అధ్యక్షులు సారపు పోతురాజు దొర, చిన్నారావు, బీజేవైఎం జిల్లా కార్యదర్శి పాపారావు,బీజేవైఎం అధ్యక్షులు రమేష్, దొర, కార్యదర్శి వెంకన్న దొర, సారపు వెంకన్న కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ రామనవమి వేడుకలు





**కిర్లంపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 6:**మండలంలో పలు గ్రామాల్లో శ్రీ రామనవమి వేడుకలు ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఉన్న ప్రతి రామాలయాల్లోను ఆయా రామాలయ కమిటీ ఆధ్వర్యంలో సీతా రాముల కళ్యాణం అత్యంత రమనీయంగా నిర్వహించారు. మండల కేంద్రమైన కిర్లంపూడి రమణయ్యపేటలో ఉన్న రామాలయంలోను కిర్లంపూడి, జగపతినగరం ఎస్సి పేటల్లో ఉన్న రామాలయంల్లోను,చిల్లంగి,జగపతినగరం, కిర్లంపూడిలో ఉన్న గవర్ల రామాలయాల్లోను, జగపతినగరం కాపుల రామాలయంలోను, కిర్లంపూడి నాయుళ్ల రామాలయంలోను మండలంలోని భూపాలపట్నం, వేలంక, వీరవరం, రాజుపాలెం, ముక్కొల్లు, బూరుగుపూడి, సోమవరం, కృష్ణవరం సింహాద్రిపురంతోపాటు పలు గ్రామాల్లో ఉన్న రామలయాల్లో శ్రీరామనవమి వేడుకల పురస్కరించుకుని పలువురు దంపతులు పీటలపై కూర్చుని సీతారాముల కళ్యాణం కళ్యాణం కన్నుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రామాలయాల వద్ద అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించారు. ముక్కొల్లు రామాలయంలో ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు దంపతులు సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదములతోపాటు, అన్న



## ఆర్ ఆర్ ఆర్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో.శ్రీ రామ నవమి వేడుకలు.



**మండపేట. పెన్ పవర్. ఏప్రిల్ 6 :**మండపేట ఆర్ ఆర్ ఆర్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శ్రీ రామ నవమి వేడుకలు నిర్వహించారు. శ్రీ రామ నవమి సందర్భంగా ఆర్ ఆర్ ఆర్ ఆటో యూనియన్ కార్యలయం లో శ్రీ రామనవమి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ చైర్ పర్సన్ చుండ్రు శ్రీ వరప్రకాష్ గా విచ్చేశారు. ఆయన పానకాన్ని పంపిణీ చేశారు. చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ వేసవి లో బాటసారులకు చల్లని మజ్జిగ , నీరు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఏం ఆర్ పి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బుంగ సంజయ్ ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## వైభోగం రాములోరి కళ్యాణం. కోన ఆద్వర్యంలో పానకం పంపిణీ.



**మండపేట. పెన్ పవర్. ఏప్రిల్ 6 :**రాములోరి కల్యాణం హిందూధర్మంలో ఇతర దేవుళ్ల కల్యాణానికి దక్కని వైభవం విశిష్టత దక్కుతుందని జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కోన సత్యనారాయణ పేర్కొన్నారు. కొన సత్యనారాయణ ఉషాకుమారి దంపతుల ఆశ్చర్యంలో పానకం పంపిణీ చేశారు. హిందూ బంధువులకు,పాదచారులకు పానకం, గడప స్టిక్కర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు వల్లభనేని రవీంద్ర బాబు,జిల్లా బిజెపి కార్యదర్శి గొడవర్తి రామచంద్రరావు, నియోజకవర్గ బిజెపి కోకన్వీనర్ కంకటాల మురళీకృష్ణ, పట్టణ బిజెపి ప్రదానకార్శి జగతా రఘువీర్, టౌన్ బిజెపి మాజీ అద్యక్షులు మద్దులసుబ్బారావు,పట్టణ బిజెపి ఉపాద్యక్షులు సందక వీరవెంకట సత్యనారాయణ, రూరల్ ప్రదానకార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.


## కొప్పుల వెలమ నాగ వంశీయుల రామాలయం లో. శ్రీ రామ నవమి వేడుకలు.




**మండపేట. పెన్ పవర్. ఏప్రిల్ 6 :**మండపేట సైదల్లి పేట లోని శ్రీ కొప్పుల వెలమ నాగ వంశీయుల రామాలయం లో శ్రీ రామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. స్వామి వారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. పానకాలను పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నిర్వాహకులు బొడ్డు రామకృష్ణ, కాళ్ళ ఆనంద్ ల నేతృత్వం లో కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శెట్టి బలిజ రామాలయానికి వెండి కిరీటాలు బహుకరణ.

### శ్రీరామ నవమి వేడుకల్లో చైర్‌పర్సన్ దుర్గారాణి.



**మండపేట. పెన్ పవర్.ఏప్రిల్ 6 :**శెట్టి బలిజ సంఘం నిర్మించిన నూతన రామాలయంలోని దేవుళ్లకు మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ దుర్గారాణి వెండితో కిరీటాలు బహుకరించారు.

శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకుని సంఘం ఆ్యధ్వర్యంలో జరిగిన కల్యాణ వేడుకల్లో చైర్ పర్సన్ పాల్గొని ఉత్సవాలను తిలకించారు. అనంతరం ఆలయంలో కొలువైన వినాయకుడు, లక్ష్మీదేవి విగ్రహాలకు రూ లక్షతో తయారు చేసిన వెండి కిరీటాలను అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై శ్రీరామ కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు, ప్రజలందరికీ సీతారాముల ఆశీస్సులుండాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ పెంకే గంగాధరం, నాయకులు తాడి రామారావు, శెట్టి నాగేశ్వరరావు, మాజీ దేవస్థానం చైర్మన్ సూరంపూడి సత్యప్రసాద్, పితాపురం సత్యనారాయణ, శెట్టి బలిజ సంఘం నాయకులు, మహిళలు, కమిటీ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ప్రతి ఇంటిపై బీజేపీ పార్టీ జెండా ఎగరాలి: జిల్లా కార్యదర్శి కొల్లా.



**ఏలేశ్వరం, పెన్ పవర్, ఏప్రిల్ 6:** భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవం ఏలేశ్వరం మండలం రూరల్ గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో నూకాలమ్మ గుడి సెంటర్ బీజేపీ స్తూపం వద్ద పార్టీ జెండాను బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు సూచన నమేరకు జిల్లా కార్యదర్శి కొల్లా శ్రీనివాస్ బిజెపి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ 1980 ఏప్రిల్ 6 న స్థాపించి నేటికి 45 వసంతాలు పూర్తి కావస్తుందని , అటల్ బిహారీ వాజ్ పాయ్ మొదటి జాతీయ అధ్యక్షులుగా నిబద్ధతతో నిస్వార్ధంగా పార్టీని అగ్రస్థానం లో నిలబెట్టిన ఆదర్శనీయుడని , దేశ ప్రధానిగా చేసిన అనేక సంస్కరణల శ్రమ ఫలితమే ప్రపంచంలో అతి పెద్ద పార్టీ గా బీజేపీ నిలిచిందని తెలిపారు. భారత ప్రధాని మోడీ సారధ్యంలో ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని, భారత్ నేడు అభివృద్ధి చెందుతున్న దేశంగా ముందుకు వెళుతుందని అన్నారు. అనంతరం కార్యకర్తలకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెలుగురీ హరేరామ్,సాగి బంగార్రాజు,చిటికెల తాతారావు, సప్పా శివ, సాపశెట్టి లోవరాజు,తిబిరిశెట్టి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలు



**కాజులూరు,పెన్‌పవర్,ఏప్రిల్6:**మండల కేంద్రమైన కాజులూరులో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం పార్టీ మండల అధ్యక్షులు పుణ్య మంతుల శివాజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ సూచనలమేరకు పలు గ్రామాల్లో జెండా దిమ్మల వద్ద బీజేపీ నాయకులు పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. 70 బూత్ స్థాయి,గ్రామ స్థాయిలో ప్రతి కార్యకర్త ఇంటిపై పార్టీ ఆదేశాల మేరకు జెండా ఎగరవేశారు. గ్రామస్తుల ప్రజాధారణతో పార్టీ నాయలకు, కార్యకర్తలు గ్రామ గ్రామానా పర్యటించి జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి సలాది వీరబాబు శ్రీకారం చుట్టారు. తణుకువాడ, మంజేరు,కుయ్యేరు,జగన్నాధగిరి, అంద్రంగి,చేదువాడ,ఉప్పుమిల్లి,తదితర గ్రామాల్లో ద్విగ్వి జయంగా జెండా కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు శివాజీ మాట్లాడుతూ ముందుగా మండల ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతీ భారతీయ పౌరునికి సమాన హక్కు కల్పించి, కుల మత ప్రాంత విభేదాలు లేకుండా, అందరికీ సమానత్వం కల్పించడమే బీజేపీ ప్రధాన లక్ష్యం అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ తెలిపిన సబ్కా సాథ్ సబ్కా వికాస్ సబ్కా విశ్వాస్,దేశ ప్రజల అందరి అభివృద్ధి కోసం పాటు పడటమే బీజేపీ విధానమన్నారు. పార్టీ ప్రజశ్రేయస్సే లక్ష్యంగా ముందుకు సాగుతోందన్నారు. ప్రజకు విశేష సేవలు అందిండలంలో మోడీ ఎంతో కృషిచేయడం జరుగుతుందని ఆయన కొనియాడారు. మండల బాధ్యతలు స్వీకరించిన అనంతరం పార్టీ కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందంగ ఉందన్నారు. భారతీయ జనతాపార్టీ దేశంలో ఎన్నో అసాధ్యాలను సుసాధ్యాలు చేసిన ఘనత బీజేపీకే దక్కుతుందన్నారు. పార్టీలో పోలింగ్ బూత్ స్థాయి నుంచి ప్రతీ కార్యకర్తా దేశం కోసం,ధర్మంకోసం నిస్వార్ధంగా పనిచేయడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొప్పన లక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షురాలు తలాటం అమ్మాజీ, నియోజకవర్గ కన్వీనర్ దూడల శంకర్ నారాయణ,నేషనల్ కౌన్సిల్ మెంబర్ రొక్కాల సత్తిబాబు, నియోజకవర్గ స్వచ్ఛభారత్ సెల్ కన్వీనర్ దేవు పట్టాభి,పోలిశెట్టి శ్రీనివాస్, నిమ్మన రాజేష్, వాసంశెట్టి రామకృష్ణ, జక్కా శ్రీనివాసరావు, మండల ఎస్సీ మోర్చా ఇంచార్జ్ పినిపే సతీష్ చంద్ర,చోడిశెట్టి మృత్యుంజయ, నరేంద్ర, పుణ్యవంతుల లోవ బాబు,గుండారపు శ్రీను,సలాది వీరబాబు,సింగన రాజు,ముషిని ఏడుకొండలు,పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 30 లోపు పన్ను చెల్లించేవారికి 5% రిబేటు

కమీషనర్ భావన



**కాకినాడ. పెన్ పవర్ ఏప్రిల్ 6 :**ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము 2025 బి 2026 సంవత్సరమునకు సంబంధిం చినటువంటి ఆస్తి పన్నులను ఏప్రిల్ నెల 30 వ తారీఖు లోపు ఒకేసారి చెల్లించే వారు , ఆస్తి పన్ను పై 5% శాతం రిబేట్ పొందవచ్చునని కమీషనర్ భావన తెలిపారు. ఈ నెలాఖరులోపు పన్ను చెల్లించే వారికి మాత్రమే ఈ రిబేటు అందనుందని తెలిపారు. కావున సోమవారం నుండి ఐదు శాతం పన్ను తగ్గింపు కొరకు పన్ను చెల్లింపులు చేయవచ్చునని అన్నారు. రేపటి నుంచి ప్రజలకు డిమాండ్ నోటీసులు కూడా పంపిణీ చేయడం జరుగుతుందని వెల్లడించారు. ప్రజలు ఇంటి పన్ను నంబరు లేదా డోర్ నెంబర్ తో పన్ను చెల్లింపు కేంద్రానికి వచ్చినా గాని పన్ను చెల్లింపు చేయవచ్చని తెలిపారు. కావున నగర ప్రజలు 5% శాతం పన్ను తగ్గింపును సద్వినియోగం చేసుకోవలసినదిగా కోరడమైనది.

## 27 వ వార్డులో ఘనంగా భాజపా 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుక



**కాకినాడ. పెన్ పవర్ ఏప్రిల్ 6 :** భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక 27వ వార్డు ఇంచార్జ్ చెల్లూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్టీ పతాకం పైడా వెంకటనారాయణ, గట్టి సత్యనారాయణ ఆవిష్కరణ చేశారు. పార్టీ 1951 లో ఏప్రిల్ 6వ తారీఖున డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జన సంగ్ వారసత్వ పార్టీగా ఏర్పాటు అయ్యింది.. జన సంఘ ఇతర పార్టీలతో కలిసి1977 లో జనతా పార్టీగా విలీనం అయ్యింది. విభజన కారణంగా జన సంఘం సభ్యులు వేరుగా జనతా పార్టీని నుండి వేరుకా బడి1980 లో భారతీయ జనతా పార్టీగా అటల్ బిహారీ వాజపేయి మొదటి అధ్యక్షుడిగా పార్టీ పగ్గాలు చేపట్టడం జరిగిందన్నారు. అటల్ బిహారీ వాజ్ పేయి ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలన చేయలేని, కాశ్మీర్ సమస్య అయోధ్యరామ మందిరం, వక్ఫ్ బోర్డు బిల్లు సవరణ, తో పాటు ఎన్నో కేంద్ర ప్రభుత్వం ఉపాధి పథకాలను ప్రజలకు అందించడంలో మోడీ ప్రభుత్వం ద్వారా కొనసాగుతున్నాయని, పార్టీ ఆవిర్భావ దినోత్సవం, శ్రీ రామ నవమి ఒకే రోజు రావడం మన పార్టీకి దేశానికి ఎంతో శుభ సూచకమని గట్టి సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెల్లూరిసత్యనారాయణ మాట్లాడుతూ 15 రోజులకు ఒకసారి, 27వ వార్డు పార్టీ కార్యక్రమాలు చేస్తున్నామని తమ వార్డు మిగతా వార్డులకు ఆదర్శంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి బిజెపి మండల అధ్యక్షులు చెక్క రమేష్ ,దొడ్డి వీరేంద్ర ,గొల్లపల్లి శివ, శివరామకృష్ణ పూడి బుజ్జి ,గానాల భాగ్యలక్ష్మి,బొత్స వాణిశ్రీ, పాటోజుసునీత, ఉమామహే శ్వరి ,నాగమణి,నారాయణలక్ష్మి , జలకన్య ,టీడీపీ ఇన్చార్జి కోడూరి పెద్ద ,రెడ్నంసత్తిబాబు తుమ్మల సతీష్, జయలక్ష్మి,,టీడీపీ మహిళలు పాల్గొన్నారు.

## జగన్మోహిని కేశవ స్వామి కళ్యాణ మహోత్సవ సంబరాలు



గరుడ వాహన సేవలో కేశవ స్వామి గ్రామ ఊరేగింపు





**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 6 :**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాలసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్నఅతి పురాతనమైన దేవాలయం, శ్రీ జగన్మోహిని కేశవ స్వామి గోపాలస్వామి ఆలయం,ఏకశిలా విగ్రహం గర్భాలయం ప్రవేశ కలిగిన పురాతనమైన దేవాలయం ఆది వారం స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో సందర్భంగా ఆలయ సన్నిధిలో స్వామివారి మేలుకొలుపు సేవా విశిష్ట పూజా కార్యక్రమాలు ఎంత వైభవంగా ఆలయ అర్చకులు వాడపల్లి శేషాచార్యులు నిర్వహించారు. స్వామి కళ్యాణం సందర్భంగా అమ్మవారిని పెండ్లి కూతురుగా కుమారుని పెళ్లి కుమారుడుగా ఎంతో సక్కగా ముస్తాబ్ చేసి పెండ్లిపీఠ పై స్వామి వారు కూర్చుంటే చూసే భక్తులకు రెండు కళ్ళు చాలవునట్లు స్వామివారి కళ్యాణ మహోత్సవంలో ఉంది. స్వామి వారి కళ్యాణ పూజా కార్యక్రమం ఆలయ ఈవో వి. వెంకట రమణమూర్తి దంపతులు పాల్గొని ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రావులపాలెం మండలం ఊబలంక గ్రామానికి చెందిన సత్తి దొరారెడ్డి దంపతులు స్వామివారికి 29.500 మి గ్రాముల వెండి మారేడు దళములు అందించారు. సాయంత్రం స్వామివారి గ్రామ ఊరేగింపులో జగన్మోహిని కేసు స్వామి దారులను ధరించిన స్వాములతో స్వామివారి గరుడ వాహన సేవలో కొలువు తీరారు. స్వామివారి గ్రామోత్సవంలో భక్తులను దీవిస్తూ దివ్య ఆశీస్సులు అందించారు . స్వామివారిని దర్శించుకున భక్తులు ధన్యులయ్యారు. అనంతరం స్వామివారి కళ్యాణ మహోత్సవ తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు.

## కంబాల ఆధ్వర్యంలో శోభా యాత్రకు తరలి వెళ్లిన జనం



**గోకవరం ,పెన్ పవర్,ఏప్రిల్ 06:** రాజమహేంద్రవరం శ్రీరామ సమితి ఉత్సవ ఆధ్వర్యంలో శ్రీరామనవమి సందర్భంగా రాజమహేంద్రవరం పుష్కర ఘాట్ వద్ద నుంచి ఆదివారం చేపట్టిన శ్రీరామ శోభయాత్ర భారీ బైక్ ర్యాలీకి గోకవరం నుంచి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో యువకులు పెద్దలు, అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం నుంచి మధ్యాహ్నం రెండు గంటలకు బైక్ ర్యాలీ ప్రారంభమై వీర్లంక పల్లి, బావోజీ పేట, గుమ్మళ్ళదొడ్డి గ్రామాల మీదుగా కోరుకొండ చేరుకుని అక్కడ నుంచి బూరుపూడి, మధురపూడి, గాడాల మీదగా రాజమహేంద్రవరం పుష్కర్ ఘాట్ కు చేరుకుంది. ఈ కార్యక్రమంలో గోకవరం, రాజానగరం బిజెపి మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, ఆళ్ల శివ నాగరాజు, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, నాగ రమేష్, వీరాంజలి, ఉంగరాల మణిరత్నం, దేశాల నరేష్, పసల గణేష్, కరిబండి వెంకటేశ్వరరావు, పచ్చారి నరసింహమూర్తి, వీరాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆగడాల లంకలో రు 20 లక్షలతో నిర్మించిన రోడ్లకు ఎమ్మెల్యే ప్రారంభోత్సవం



**ఏలూరు పెన్ పవర్ ఏప్రిల్ 6 :** గ్రామాలలో అంతర్గత రహదారులు, తాగునీరు, డ్రైనేజీల వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కోటమీ ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తోందని ఉంగుటూరు శాసనసభ్యులు పత్స మట్ల ధర్మరాజు అన్నారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని భీమడోలు మండలం ఆగడాల లంక గ్రామంలో ఎస్సి కానిలో రు. 20 లక్షల వ్యయం తో నిర్మించిన అంతర్గత రహదారులకు ఆయన ప్రారంభోత్సవం చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బలే రాంబాబు, టిడిపి నాయకులు సైదు రామాంజనేయులు, భలే మురళీకృష్ణ, మద్దా శేషు, జనసేన నాయకులు ఫణి కుమార్, అద్దంకి శ్రీను, కార్యదర్శి బి సోములు, సచివాలయ సిబ్బంది ఆరోగ్య, ఉపాధి హామీ, రెవిన్యూ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి పతాకాల ఆవిష్కరణ



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 6:**45వ బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని బిజెపి కార్యాలయం తో సహా పలుచోట్ల భారతీయ జనతా పార్టీ స్తూపాల వద్ద పార్టీ పతాకాలను నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమా నికి బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. 45 ఏళ్ల ప్రస్థానంలో భారతీయ జనతా పార్టీ దేశం కోసం చేసిన సేవలు మరువరానివని బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు ప్రభాకర్ బాలాజీ అన్నారు. 1951లో శ్యామ ప్రసాద్ ముఖర్జీ నాయకత్వంలో భారతీయ జన సంఘం నెలకొల్పి దేశ అభివృద్ధి కోసం అనేకమందిని దేశంలో భాగస్వామ్యం చేశారన్నారు. 1980 సంవత్సరంలో భారతీయ జనతా పార్టీగా అటల్ బిహారీ వాజ్పేయి నాయకత్వంలో రూపాంతరం చెందిందన్నారు. గూడెం నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట భీమ శంకరరావు మాట్లాడుతూ 1980లో రెండు ఎంపీ సీట్లతో ప్రారంభమైన బిజెపి ప్రస్థానం నేడు 290 సీట్లకు పెరిగిందని తెలిపారు . మూడోసారి అధికారం చేపట్టి ఆర్టికల్ 370 రద్దు అయోధ్య రామాలయ నిర్మాణం,సిఐఏ ఎన్ఆర్సి, వాకేఫ్ బిల్లులను ఆమోదించడం ద్వారా దేశ సమైక్యత సమగ్రతలను కాపాడేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం విశేష కృషి చేసిందని కొనియాడారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట రాంబాబు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాలు నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం సాధించిన అభివృద్ధిని సంక్షేమాన్ని వివరించారు. బిజెపి పట్టణ అధ్యక్షులుగా గతంలో విధులు నిర్వహించిన తమ్మిశెట్టి సత్యనారాయణ, కోట రాంబాబు, కర్రి ప్రభాకర బాలాజీ లను ఈతకోట తాతాజీ, దువా శ్రీనివాస్ సత్కరించారు.

## సీతారాములకు పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 6:**కస్పా పెంటపాడు గ్రామం లోని బైరాగి మఠంలో వేంచేసి ఉన్న వేణుగోపాల స్వామి ఆలయం వద్ద జరిగిన సీతారామచంద్ర మూర్తి కళ్యాణ మహోత్సవాన్ని ఎమ్మెల్యే దర్శించుకున్నారు. పట్టు వస్త్రాలు సమర్పించారు. విశేష పూజలు నిర్వహిం ఖచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఏడాది కుటుంబ సమేతంగా స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించడం , సీతారా ముల కళ్యాణ మహోత్సవం ఇక్కడ ఘనంగా జరగడం, ఈ కార్యక్రమానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నా రు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలం దరూ సుఖ, సంతోషాలతో.. అష్టైశ్వర్యాలతో తులతూ గాలని అందరూ బాగుండా లని మనస్ఫూర్తిగా కోరుకుం టున్నానని తెలిపారు. ఈ కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా బిజెపి 45 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కిర్లంపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 6:** మండల కేంద్రమైన కిర్లంపూడిలో మండల బిజెపి అధ్యక్షుడు శరకణం రాజబాబు ఆధ్వర్యంలో బిజెపి 45 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు శరకణం రాజబాబు మాట్లాడుతూ శ్రీరామనవమి రోజున భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.దేశం లో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం అమలు పలు ప్రజా సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి గ్రామస్థాయిలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి బిజెపి నాయకులు, కార్యకర్తలు కృషి చేయవలసిన అవసరం ఎంతయినా ఉందన్నారు.ఈ కార్యక్రమం లో బిజెపి ప్రధాన కార్యదర్శి కంటా కాశీవిశ్వాధ్, మండల బిజెపి మాజీ అధ్యక్షులు యడాలి రాంబాబు, కోనేటి శ్రీనివాసరావు, పసుపులేటి సత్తిబాబు, ఏనుగుపల్లి జలబాబు, ఐవివి సత్యన్నారాయణ, విజ్ఞాన భారతి స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, దుర్గబాబు, శివ,బుద్ధ పెదకాపు, పులకుర్తి బాబి పెండ్యాల నాగేశ్వరావు, దొడ్డా అప్పారావు, కొండబాబు, నాగార్జున, రాజేష్,అధిక సంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాటన్ బ్యారేజ్ దిగువన గోదావరి నదిలో స్నానాలు చేస్తే చట్టపరమైన చర్యలు

ఆత్రేయపురం ఎస్సై ఎస్. రాము





**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 6:** మండలంలో బొబ్బర్లంక గ్రామ శివారు పిచ్చుకలంక వద్ద గోదావరి నదిలో స్నానాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆత్ర పురం ఎస్సై ఎస్. రాము తెలిపారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ ఆదేశాలతో కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్ పర్యవేక్షణలో, రావులపాలెం రూరల్ సిఐ సమక్షంలో ఆత్రేయపురం ఎస్సై ఎస్ .రాము, ఆదివారం పిచ్చుకలంక వద్ద గోదావరి నదిలో స్నానాలు చేయుచున్న వారిని అక్కడ నుంచి పంపిస్తూ హెచ్చరించడమైనది .

సర్ ఆర్థన్ కాటన్ బ్యారేజ్ దిగువన గోదావరి నదిలో స్నానాలు చేసి చాలామంది యువకులు ప్రాణాలు కోల్పోయారని, ఆ ప్రదేశం వద్ద స్నానాలు చేయరాదని వారికి సూచించడం జరిగినది, నిబంధన ఉల్లంఘిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.స్నానాలు చేయుచున్న వారిని డ్రోన్ సహాయంతో గుర్తించి ఆ ప్రదేశం నుండి పంపించడం జరిగినది.

## ముక్కంపాడు గ్రామంలో ఆటపాటలతో ఘనంగా శ్రీరాములవారి కళ్యాణం





**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:6:** ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం చింతలపూడి మండలం ప్రగడవరం పంచాయతీ ముక్కంపాడు గ్రామం లో శ్రీరామనవమి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది, శ్రీరాముని కళ్యాణం మామిడి తోరణాలతో అలంకరించి ముక్కంపాడు గ్రామానికి శ్రీరాముని అస్సిసులు నిండుగా ఉండాలని పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం అన్నదానం నిర్వహించడం జరిగింది,ఈ పండుగకి పిల్లలు, మహిళలు, పెద్దలు రామునివారి కల్యాణానికి భక్తితో పాల్గొన్నారు,

# నేటి నుంచి శ్రీశృంగార వల్లభ స్వామి దివ్య కళ్యాణ మహోత్సవాలు





**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 6 :** తిరుపతి అనగానే మనకు గుర్తుకువచ్చేది చిత్తూరు జిల్లాలోని తిరుమల తిరుపతి తర్వాత ఏలూరు జిల్లాలోని ద్వారకా తిరుమల. భక్తులు పెద్ద తిరుపతి, చిన్నతిరుపతిగా పిలుచుకుంటూ శ్రీవారిని భక్తి శ్రద్ధలతో కొలుస్తున్నారు. అయితే తిరుమల తిరుపతి కంటే అతి పురాతన క్షేత్రంగా భావిస్తున్న సింహాచలం కంటే అత్యంత పురాతన స్వయం భూ క్షేత్రం తొలి తిరుపతిగా పిలవబడుతున్న శ్రీదేవీ, భూదేవీ సమేత శ్రీ శృంగార వల్లభస్వామి దివ్యక్షేత్రం. కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ధి చెందింది. ఈ క్షేత్రం పెద్దాపురం పట్టణానికి 9 కి.మీ., సామర్లకోట రైల్వే స్టేషను నుంచి 12 కి.మీ, కాకినాడ నుంచి 25 కి.మీ, రాజమండ్రికి 45 కి.మీ దూరంలో ఉంది. ఆరు వేల సంవత్సరాలు గల తిరుమల కంటే, ఎనిమిది వేల సంవత్సరాల చరిత్ర కలిగిన సింహాచలం కంటే అతి పురాతనమైన స్వయంభూ క్షేత్రం. ఇంకా చెప్పాలంటే దేశంలోని ఇతర ప్రసిద్ధి చెందిన నూట ఎనిమిది వైష్ణవ క్షేత్రాల కంటే మిక్కిలి పురాతనమైంది. పరమ పవిత్రమైన చిరుమందహాస చిద్విలాస శ్రీ శృంగార వల్లభ స్వామి శోభాయమానంగా స్వయంభూగా పెద్దాపురం పట్టణానికి సమీపంలో కొలువుదీరిన ఈ దివ్యక్షేత్రానికి తొమ్మిది వేల సంవత్సరాల చరిత్ర ఉంది. విష్ణుమూర్తి శిలారూపంలో మొదట ఇక్కడే వెలసినందున ఈ ప్రాంతాన్ని తొలి తిరుపతి అని పిలుస్తారు. స్వయంభూగా స్వామి వారు వెలసిన ప్రతీ ఆలయం లోనూ ఆళ్వారులు కొలువుదీరి ఉంటారు. అదే రీతిలో ఇక్కడ గర్భాలయం పక్కన ఎడమ వైపు ఆళ్వారుల విగ్రహాలు కొలువుతీరి ఉన్నారు. శ్రీ మహా విష్ణువు ఇక్కడ స్వయంభూగా కొలువుదీరడానికి ధ్రువుడు కారణం అంటూ పురాణ కథనం. ఇప్పుడు తొలి తిరుపతి ఉన్న గ్రామమంతా ఒకప్పుడు కీకారణ్యం. ధృవుని సవతి తల్లి అయిన సురుచి ధృవునికి సింహాసనం దక్కకుండా కుతంత్రాలు పన్నుతున్న సమయంలో ధృవుని తల్లి సునీతి నువ్వు సింహాసనం అధిష్టించి రాజ్యపాలన చేయాలంటే శ్రీ మహా విష్ణువుని ప్రసన్నం చేసుకోమని చెప్పింది. అప్పుడు ధృవుడు తపస్సు చేయడానికి ఈ కీకారణ్యం చేరుకున్నాడట. అదే సమయంలో అక్కడ శాండిల్య మహాముని ఆశ్రమం ఉందట. అప్పుడు ధృవుడు శాండిల్య మహాముని దర్శనం చేసుకుని శ్రీ మహా విష్ణువు యొక్క తపస్సు విధానం అడగగా. ఆముని, "నాయనా విష్ణుమూర్తి యొక్క దివ్య మంగళ స్వరూపాన్ని తలుచుకుంటూ తపస్సు చేయి స్వామి ప్రత్యక్షమై నీ కోరిక నెరవేరుస్తాడు అని చెప్పి తపస్సుకి కావాల్సిన ఏర్పాటు చేశాడని పురాణ కథనం. ఆ మహాముని చెప్పినట్లే "దివ్య కాంతులతో శ్రీ మహావిష్ణువు సాక్షాత్కరించాడట" అయితే, ఆ కాంతిని చూడలేక ధృవుడు భయపడ్డాడట. అప్పుడు విష్ణుమూర్తి నాయనా భయమెందుకు నేనూ నీ అంతే ఉన్నాను కదా అని నవ్వుతూ ధృవుని తల నిమిరి అతని భయాన్ని పోగొట్టాడట. ఆ తరువాత స్వామి ధృవునికి దర్శనమిచ్చిన చోటే శిలా రూపంలో వెలిశాడట. స్వామి నీ అంతే ఉన్నాను కదా అని చెప్పినందుకు ఆలయ ప్రవేశ ద్వారం వద్ద గచ్చు మీద ఉన్న పుష్పంపై నిలబడి చూసిన వాళ్ళు ఎంత ఎత్తులో ఉండి చూస్తే అంత ఎత్తులోనే దర్శనమిస్తాడు. అంటే స్వామి వారు చిన్న వాళ్లకు చిన్నవాడిగా పెద్దవాళ్ళకు పెద్దవాడిగా దర్శనమిస్తారు.. స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాలు ఈనెల 7 నుంచి 13వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు శ్రీశృంగార వల్లభ స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 6 :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల పరిధిలోని జి.రాగంపేట గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి కాకినాడ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ 6న ఆవిర్భవించిందని, 44 సంవత్సరాల కిందట కొద్దిమందితో ఏర్పడిన పార్టీ ఇప్పుడు ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలున్న స్థాయికి ఎదిగిందని చెప్పారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ మొదలు వాజ్ పేయి వరకు ఎంతో మంది మహా నేతలు పార్టీ అభివృద్ధి కోసం తమ సర్వస్వాన్ని ధారపోశారన్నారు. జాతీయవాద భావంతో, సైద్ధాంతిక నిబద్ధతతో, సేవానిరతితో ప్రజల మన్ననలు అందుకుంటూ, అప్రతిహత విజయాలు సాధిస్తూ ఇవాళ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా భారతీయ జనతాపార్టీ అవతరించిందని తెలిపారు. పార్టీని ముందుకు నడిపించడమే కాకుండా దేశాన్ని కూడా అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకెళుతూ ప్రధాని నరేంద్రమోడీ దేశఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింపచేశారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మొటూరి వీరబాబు, అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్



**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 6 :** తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్ అని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. మండల పరిధిలోని కట్టమూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఎమ్మెల్యే చినరాజప్ప ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మహానేత ఎన్టీఆర్ అని, ఆయన పాలనలో ఎంతో మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన వారు రాజకీయంగా ఎదిగారని అన్నారు. అలాంటి మహానేత నెలకొల్పిన తెలుగుదేశం పార్టీ పచ్చజెండా కింద పని చేయడం ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందన్నారు. ఎన్టీఆర్ గొప్పతనాన్ని, తెలుగు ప్రజలకు ఆయన చేసిన సేవలను, సినీ, రాజకీయ రంగాలలో ఆయన సాధించిన గొప్ప విజయాలను ఈ సందర్భంగా చినరాజప్ప గుర్తు చేశారు. అనంతరం గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు మేడిది శ్రీనివాస్, ఏలేటి సుబ్బారావు, ఏలేటి సత్తిబాబు, సానిపిన రామకృష్ణ, అడపా గంగాధర్, బొడ్డు రుద్రరావు, ఎలిశెట్టి నాని, పేకేటి దొరబాబు, గుత్తుల శ్రీనివాస్, గుత్తుల సూర్యావతి, నంది ఉమామహేశ్వరి, చిక్కాల సాయిరాం, సుందరపల్లి శివ నాగరాజు, పెద్ది ధర్మరాజు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి జెండా ఆవిష్కరణ...



**పవర్, ఏప్రిల్ 06** అడ్డతీగలమండలం డి. రామవరం సెంటర్ బిజెపి పార్టీ ఆదేశాల మేరకు అడ్డతీగల మండల పార్టీ ప్రెసిడెంట్ కె. రాజు అధ్యక్షా నా బిజెపి స్తూపం నూతనంగా ఏర్పాటు చేసి జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా కార్యదర్శి ఈ. స్వప్న కుమారి హాజరై జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా స్వప్న కుమారి మాట్లాడుతూ బిజెపి పార్టీ ఆవిర్భావం యొక్క ప్రాముఖ్యత అలాగే దేశ ప్రధాని అయిన మోడీ యొక్క సేవా కార్యక్రమాల కోసం వివరించారు. అలాగే స్వప్నకుమారి మాట్లాడుతూ బిజెపి పార్టీ నాయకులైన దీన్ దయాల్ ఉపాధ్యాయ మరియు శ్యాం ప్రకాష్ ముఖర్జీ పార్టీని ఏ విధంగా స్థాపించా రో వివరించడం జరిగినది. అలాగే అటల్ బిహారీ వాజ్పాయ్ పార్టీని ఎప్పుడు స్థాపించారు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులైన విష్ణు రాజు సత్యవతి నూకరాజు రామకృష్ణ ఇంకా అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు .

## అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు



**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 6 :** లోక కల్యాణార్థం ప్రతియేటా చైత్ర శుద్ధ నవమి రోజున జరుపుకునే శ్రీరామనవమి వేడుకలు పెద్దాపురం పట్టణ, మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో అత్యంత వైభవంగా జరిగాయి. వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ అభిజిత్ లగ్నంలో రామయ్య, జగన్మాత సీతమ్మ మెడలో మాంగళ్యధారణ చేశారు. కన్నుల పండువగా సాగిన స్వామివారి కల్యాణ పర్వాన్ని చూసేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. పూజల అనంతరం భక్తులు పానకం, వడపప్పును తీర్థప్రసాదాలుగా స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## మండల గ్రామాల్లో శోభాయమానంగా రామభక్తుల శోభాయాత్ర.




**ఏలేశ్వరం, పెన్ పవర్, ఏప్రిల్ 6:** మండల పరిధిలోని పలు గ్రామాల్లో రామభక్తులు శోభాయ మానంగా శోభాయాత్ర ఆదివారం నిర్వహించారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని యర్రవరం గ్రామం లో ప్రసన్న ఆంజనేయ ఆలయంవద్ద పలువురు స్థానిక ప్రముఖుల చేతులమీదుగా జైశ్రీరామ్ కాషాయ జెండా ఊపి ప్రారంభించారు. సుమారు 100 బైకులతొ ప్రారంభమైన శోభాయాత్ర యాత్ర యర్రవరం, తిరుమాలి, ఏలేశ్వరం,లింగంపర్తి, భద్ర వరం, పేరవరం, సిరిపురం, పెద్దనాపల్లి,గ్రామాలలో కొనసాగింది.జై శ్రీ రామ్ అంటూ నినాదాలతో భక్తులు హోరెత్తించారు. దీంతో గ్రామాల్లో నిర్వహించబడిన శోభాయాత్రతో ఆధ్యాత్మిక వాతావరణంతో పండగ వాతావరణం నెలకొంది.

## నేడు తాడేపల్లిగూడెంలో కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ పర్యటన

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 6:** కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ సోమవారం తాడేపల్లిగూడెం, ఉంగుటూరు మండలాలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు తాడేపల్లిగూడెం మండలం పెద్ద తాడేపల్లి లోని వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన యరా నారాయణస్వామి విగ్రహాన్ని మంత్రి ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు ఉంగుటూరు మండలం ఉప్పాకపాడు గ్రామంలో ఏర్పాటుచేసిన చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు.ఇందులో ఉంగుటూరు శాసనసభ్యులు పచ్చమట్ల ధర్మరాజు పాల్గొంటారు. సాయంత్రం మూడు గంటలకు పెంటపాడు మండలం అలంపురంలో జరిగే రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, బిజెపి అధ్యక్షురాలు శ్రీదేవి, నియోజకవర్గ ఇన్చార్జి ఈతకోట తాతాజీ, టిడిపి ఇన్చార్జి వలవల బాబ్జి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సత్యవాడ లో కన్నుల పండుగ్గా సీతారాముల కళ్యాణం.

**కె గంగవరం పెన్ పవర్ ఏప్రిల్ 6:**కె గంగవరం మండలం సత్యవాడ గ్రామంలో సీతారాముల కళ్యాణం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. సత్యవాడ గ్రామంలో మూడు ప్రధాన వీధులు పెద్దవీధి, చెరువు, వీధి కొత్తపేట వీధుల్లో ఆలయం ఎదుట చలువ పందిళ్లు వేసి సంప్రదాయబద్ధంగా సీతారాముల కల్యాణం కన్నుల పండుగ్గా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామం అంతా పెళ్లి సందడి నెలకొంది. బంధువులను ఆహ్వానించి సీతారాముల పెళ్లిని తమ ఇంట్లో పెళ్లి మాదిరిగా వైభవంగా చేశారు బ్యాండు సన్నాయి మేళాలతో వేదపండితుల మంత్రోశ్చరణలతో భక్తుల శ్రీరామనామ స్మరణతో సత్యవాడ మార్మోగింది భద్రాద్రిలో మాదిరిగా అభిజిత్ లగ్నంలో కల్యాణం నిర్వహించారు. సీతారాముల కల్యాణానికి కొబ్బరి బొండాల ప్రత్యేక అలంకరణ చేశారు అనంతరం సీతారామ కళ్యాణంలో పోసిన తలంబ్రాలను పెళ్ళికాని వారు వేసుకుంటే పెళ్లవుతుందని , అదేవిధంగా సంతానం లేని దంపతులు క్షీరన్నం తయారుచేసుకుని తింటే సంతానం కలుగుతుందని నమ్మకం దీంతో ఈ తలంబ్రాల బియ్యం కోసం భక్తులు క్యూ కట్టారు కల్యాణం పూర్తయిన తర్వాత సాయంత్రం స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు ప్రత్యేకంగా తయారుచేసిన ఏనుగు వాహనంపై స్వామివారిని ఊరేగించి పూజలు చేశారు అదేవిధంగా సీతారాముల కల్యాణం కోసం వేసిన చదువు పందిల్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి వివిధ రకాల కాగితాలతో తయారు చేసిన పూలకుండీలు నిజమైన పువ్వులు మాదిరిగా ఉండడం వలన భక్తులను ఆకట్టుకున్నాయి ఒక్కో పందిరిలోను గులాబీ చామంతి బంతి మల్లీ రక రకాల మందారాలు తదితర పూలతో తయారుచేసిన కుండీలు అమర్చారు ఈ చలువపందిళ్లు అలంకరణ చూడడానికి జిల్లాలోని నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అదేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినారు అదేవిధంగా ఎస్సై జానీ భాష,సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు.



రాములవారిని దర్శించుకున్న మంత్రి సుభాష్.

సత్యవాడ లోని సీతారాముల కళ్యాణం సందర్భంగా సీతారాముల కళ్యాణం లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గంధం పల్లం రాజు, గరగ సోమన్న సర్పంచ్ సలాది సూర్య కళావతి శ్రీనివాస్, తోట వెంకన్న,సలాది రమేష్ ,పామర్తి బాబులు, దేవరపల్లి నాగ చక్రధర్,తదితరులు పాల్గొన్నారు.

## అడ్డతీగల లో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం





**అడ్డతీగల, పెన్ పవర్,ఏప్రిల్ 06:** మండల కేంద్రమైన అడ్డతీగల లో అనిగెర్ రోడ్డు కొలువై ఉన్నటువంటి సీతారామ ఆలయం వద్ద అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం జరిగింది. కళ్యాణం చేయించిన దాతలు విరోధుల.రాజు,దేవి దంపతులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగినది. సీతారాముల కళ్యాణం చూడడానికి చుట్టుపక్క ప్రాంతాలు నుండే కాకుండా మైదాన ప్రాంతమైన గ్రామాల నుండి కూడా ఈ తరలివచ్చారు. భక్తులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా, గ్రామంలో ఇచ్చిన విరాళాలతో అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినదని కమిటీ ప్రెసిడెంట్ కీలు.వెంకటేశ్వరరావుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోరాపు.రాంబాబు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైభవంగా వాడవాడలా సీతారాముల కళ్యాణం,





**కె గంగవరం పెన్ పవర్ ఏప్రిల్ 6**:కె గంగవరం మండలంలో అన్ని గ్రామాలలో వాడవాడలా సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అదేవిధంగా కె గంగవరం మండలం పాతకోట గ్రామంలో చెల్లి వారి వీధి,గాలి వారి వీధి, వడ్డీల రామాలయం, శెట్టిబలిజ రామాలయం ఈ నాలుగు ప్రధాన వీధులలో శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా జరిపించారు చెల్లి వారి వీధి రామాలయంలో సీతారాముల కల్యాణం సందర్భంగా ఉదయం 9 గంటలకు ఆలయ అర్చకులు కొత్తలంక విద్యాధర శర్మ ఆలయ కమిటీ సభ్యులు ఉత్సవ విగ్రహాలను తీసుకుని గౌతమి గోదావరి తీసుకుని వెళ్లి సీతారామ లక్ష్మణ హనుమాన్ విగ్రహాలకు స్నానం చేయించి భక్తులు కూడా పుణ్యస్నానమాచరించి అక్కడినుండి వడ్డాది గోపికృష్ణ ఇంటికి తీసుకుని వచ్చి అక్కడ వడ్డాది కుటుంబ సభ్యులు సీతారామ లక్ష్మణ హనుమాన్ ఉత్సవ గ్రహాలకు పట్టు వస్త్రాలు కట్టి పువ్వులతో ప్రత్యేక అలంకరణ చేశారు అనంతరం స్వామివారిని గ్రామోత్సవం చేసుకుంటూ ఆలయానికి తీసుకువచ్చారు ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం సంప్రదాయబద్ధంగా జీలకర్ర బెల్లం పెట్టే బంగారు మంగళసూత్రాలు సీతమ్మ తల్లికి కట్టి తలంబ్రాలు పోసి కళ్యాణం అంగరంగవైభవంగా జరిపించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తుల అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల కళ్యాణం తిలకించారు అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు ఆలయ కమిటీ సభ్యులు బెల్లం పానకం కలిపి భక్తులకు పంచారు అనంతరం వడ్డీ రామాలయం వద్ద, శెట్టిబలజి రామాలయం వద్ద, కమ్మవారి రామాలయం వద్ధ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులకు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.కే గంగవరం మండలం కోటిపల్లి, యండగండి, పామర్రు, తదితర గ్రామాల్లో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపించారు.

కోదండరాములవారిని దర్శించుకున్న మంత్రి సుభాష్.

కే గంగవరం మండలం పాతకోట గ్రామంలో చెల్లి వారి రామాలయం వద్ద రాష్ట్రం కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కోదండరాముల వారి పల్లకి వెతుకుని గుడి వరకు మోసుకుని వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అదేవిధంగా అమ్మవారి రామాలయం వద్ద రాములవారిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉదయ భాస్కర్ భిన్న ప్రతిభలు ఆదర్శం: రాష్ట్ర మంత్రి నిమ్మల

ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి భాస్కర్ రూ.10,116 విరాళం

**పెనుమంట్ర, (పోడూరు) పెన్ పవర్, ఏప్రిల్ -6 :**జర్నలిస్ట్ గుమ్మలూరి ఉదయ భాస్కర్ భిన్న ప్రతిభలు కలిగి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని రాష్ట్ర జనవరిలో శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు లో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి ఉదయ భాస్కర్ రూ.10,116 విరాళాన్ని రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సాంబశివరావు, అందజేశారు.మంత్రి రామానాయుడు మాట్లాడుతూ పాలకొల్లు నుంచి వైభవ న్యూ గోదావరి నెట్వర్క్ ప్రతినిధిగా పనిచేస్తున్న ఉదయ భాస్కర్ పాత్రికేయ మిత్రులకు విభిన్న లక్షణాలతో ఆదర్శంగా ఉన్నారన్నారు.మన తెలుగు తేజం జాతీయ అవార్డు గ్రహీత, అక్షర దీక్ష జాతీయ అవార్డు గ్రహీత, పశ్చిమ గోదావరి జిల్లా ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత, రంగస్థలం నటుడు,దర్శకుడు, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ పశ్చిమగోదావరి జిల్లా ఉపాధ్యక్షుడిగా పనిచేస్తూ అనేక పురస్కారాలను పొందడం అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు విన్నకోట



వెంకటరమణ, సాంబశివరావు, ట్రెజరర్ తోట రాంబాబు, ఐజేయు సభ్యులు ముత్యాల శ్రీనివాస్, చిన్న పత్రికల జిల్లా అధ్యక్షులు కాగిత సూర్యనారాయణ, బుడ్డిగ గోపి, కూనపరెడ్డి చిన్ని, మండెల అప్పలరాజు, పిటి వెంకటేశ్వరరావు, కాపిశెట్టి గోపాలరావు, గోపీ, జయ రామకృష్ణ, మానాపురం సత్యనారాయణ, పడాల గోపికృష్ణ, నేత్రన్ దుర్గేష్, తాళ్ల రాఘవ, తమ్మినీడి మురళి, శాంతారామ్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించిన- జనసైనికులు

**టి నర్సాపురం, పెన్ పవర్, ఏప్రియల్ 6:** వాడవాడలో సీతారామకల్యాణం రామాలయాల వద్ద ఆదివారం అంగరంగ వైభవంగా భక్తులు నిర్వహించారు.

చిన్న రామాలయం వద్ద కాకి సురేష్, దేవి దంపతుల పీటలపై కూర్చొని సీతారామ కళ్యాణోత్సవాన్ని వైభవంగా జరిపించారు. స్వామి వారి కళ్యాణోత్సవానికి కావలసిన పట్టు వస్త్రాలు, మంగళ సూత్రాలు, మెట్టెలు, పిల్లేళ్ళు,తలంబ్రాలు టిడిపి నాయకుడు మందం ఆదిత్య కుమార్ దంపతులు ఆలయకమిటికి అందచేశారు. బండిరేవు ఆంజనేయ స్వామి ఆలయం వద్ద టి నరసాపురం నీటి సంఘం అధ్యక్షులు కొనకళ్ళ మోహన్ , రాజ్యలక్ష్మి, చిన గుర్వాయగూడెం రామాలంవద్ద నందికొండ సాయిరాం, అఖిల దంపతులు,పాత పంచాయితీ కార్యాలయం వద్ద రామాలయంలో ఊజూరీ నాగేశ్వరరావు,నాగమణి దంపతులు పీటలపై కూర్చొని



స్వామి వారి కళ్యాణం జరిపించారు. అనంతరం చిన రామాలయం వద్ద జరిగిన అఖండ అన్న సమారాధన కార్యక్రమాన్ని జనసేన మండల పార్టీ అధ్యక్షులు అడపానాగరాజు చేతులమీదుగా ప్రారంభించారు. నాగరాజు బృందానికి ఆలయ కమిటీ సభ్యులు కాషాయ కండువాలు కప్పి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలలో కుల మతాలకు అతీతంగా స్థానికులందరూ పాల్గొనడం వల్ల వారి మధ్య ఐకమత్యం పెరుగుతుందనీ, ప్రతీ ఒక్కరిలోనూ దైవ భక్తి పెరిగి శాంతి నెలకొంటుందనీ అన్నారు. కమిటి సబ్యులు మాట్లాడుతూ భక్తుల సహకారంతో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని దాతలకు ధన్యవాదములు తెలియచేశారు. ఆయా రామాలయాల వద్ద జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవంలో కమిటీ సభ్యులు మాధంశెట్టి రామకృష్ణ, రాంబాబు,పసుమర్తి రాము, యలమర్తి వెంకటేశ్వరరావు (పెదబాబు) ,బీరం రవి, నల్లూరి శ్రీనివాస్, బూబత్తుల రామారావు శ్యామకూరి రామారావు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కల్యాణ మహోత్సవంను తిలకించారు.

## శ్రీరాముని ఆశీస్సులు అందరికీ ఉండాలి- ఎమ్మెల్యే మద్దిపాటి



**గోపాలపురం/నల్లజర్ల, పెన్ పవర్, ఏప్రిల్ 6.**

శ్రీ సీతారామచంద్రుల వారి ఆశీస్సులు నియోజకవర్గం గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు కోరారు. శ్రీరామనవమని పురస్కరించుకుని ఘంటా వారి గూడెంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే వెంకటరాజు హాజరయ్యారు. శ్రీ సీతారాముల కళ్యాణాన్ని కనులారా చూశారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని భక్తులు సమర్పించిన వడపప్పు, పానకం వంటి నైవేద్యాలను ప్రసాదంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నల్లజర్ల మండల శాఖ అధ్యక్షుడు తాతిన సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ రాజుల పాటి ఆదినారాయణ, ఉప సర్పంచ్ గంటా నాగేశ్వరరావు, నాయకులు పిచ్చుకల రమణారావు, ముళ్ళపూడి రామకృష్ణ, గంట సతీష్ కుమార్, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ సీతారామ చంద్ర మూర్తి, లక్ష్మణ స్వామి, హనుమంతుడువారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మద్దిపాటిని ఘనంగా సన్మానించారు.

## బిజెపి 45వ ఆవిర్భావదినోత్సవం



**టీ నర్సాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 6:** మండలంలోబిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మక్కినవారి గూడెం,అప్పలరాజు గూడెంలోనూ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగాసభలో మండల అధ్యక్షులు దామ్మిశెట్టి సాయి విశ్వనాథ్ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలోనే అన్ని రంగాల్లో ముందంజ ఉండటానికి కారణం బిజెపి పార్టీని అన్నారు .ప్రధాని మోడీ చేస్తున్న కృషి అమోఘం అన్నారు.1980లో స్థాపించినా పార్టీ లో 15 ఏళ్లుగా మోడీ ప్రధానమంత్రిగా ఉండటం అనేది గర్వకారణం అన్నారు. ఇతర దేశాల్లో కూడా భారతదేశం గురించి గర్వంగా చెప్పుకునే స్థాయి ఈరోజు మన దేశానికి ఏర్పడిందన్నారు.ఈ కార్యక్రమంలో దామిశెట్టి కేశవరావు, మాలింపాటి హరిచంద్ర ప్రసాద్, మక్కిన శ్యాంసుందర్రావు, సాదు ప్రసాద్,పాటూరి సత్యనారాయణ,సిరిమళ్ళ సత్యనారాయణ, బొప్పన నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో 500 కేజీలు రేషన్ బియ్యం స్వాధీనం



**రాజవొమ్మంగి పెన్ పవర్ ఏప్రిల్ 6**

రాజవొమ్మంగి, మండల కేంద్రమైనరాజవొమ్మంగి లో అక్రమంగా నిల్వ ఉంచిన 500 కేజీల రేషన్ బియ్యాన్ని ఆదివారం స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక తాహసిల్దార్ అల్లు సత్యనారాయణ తెలిపారు. వారికి వచ్చిన సమాచారం మేరకు తన సిబ్బందితో పెళ్లిస్థానిక నూకాలమ్మ గుడి వీధిలో ఒకఇంటిలో అక్రమంగా నిల్వ ఉంచిన11 బస్తాల రేషన్ బియ్యాన్ని గుర్తించి సంబంధిత వ్యక్తి పై6 ఏ కేసు నమోదు చేసినట్లు తాహసిల్దార్ తెలిపారు. ఈ దాడిలో తాహసిల్దార్ సత్యనారాయణ, విఆర్వో సూర్యకాంతం, రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు





**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 6:**శ్రీరామనవమి వేడుకలు మండలంలో ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని పలు గ్రామాల్లో గల రామాలయాల వద్ద ఉదయం నుండి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు రామాలయాల వద్ద సీతారాముల కళ్యాణ వేడుక ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన గంగవరం లో గల రామాలయం వద్ద నిర్వహించిన సీతారాముల కళ్యాణ వేడుకలను ఎస్సై వెంకటేష్ ,సర్పంచ్ కలుముల అక్కమ్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండలంలోని మోహనాపురం, బరిమామిడి, మర్రిపాలెం, ఎండపల్లి, ఏటిపల్లి, జడేరు ,నెల్లిపూడి, పిడతమామిడి, మొల్లేరు, ఆమదాల బంద తదితర గ్రామాల్లో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.

## అకాల వర్షంతో అపార నష్టం





**గోపాలపురం పెన్ పవర్ ఏప్రిల్ 6** :బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా ఆకాశంలో పెను మార్పులు చోటు చేసుకున్నాయి. గత రెండు రోజులుగా ఆకాశం మేఘావృతమై మబ్బులు అలుముకుంటున్నాయి. పగలు రాత్రి తేడ లేకుండా గాలులు,చిన్నపాటి చినుకులు వస్తూనే ఉంటున్నాయి. ఆదివారం సాయంత్రం వీచినా భారీ గాలులకు పలు చోట్ల చెట్లు విరిగి పడ్డాయి. విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయి. విద్యుత్ తీగలు తెగిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. భారీ హోర్డింగ్ లు గాలికి ఎగిరి విద్యుత్ వైర్లపైన పడ్డాయి. గోపాలపురం చెక్ పోస్ట్ సెంటర్ నాలుగు రోడ్ల కూడలిలో కట్టిన ఫ్లెక్సీలు చిరిగి గాలికి ఎగిరిపోయాయి. ఇది ఇలా ఉంటే కురిసిన అకాల వర్షాలకు రహదారులు, జాతీయ రహదారి సర్వీస్ రోడ్లపై ,కల్లాలలో ఆరబెట్టిన ధాన్యం,మొక్కజొన్న తడిచాయి. అడపా దడపా కురుస్తున్న వర్షం అంతా నష్టాన్ని చేకూర్చుతుందని రైతు గగ్గోలు పెడుతున్నారు. వర్షాన్ని చూసి భయపడిన రైతులు ధాన్యం రాశులపై తారు బల్లలు, ప్లాస్టిక్ పరకాలు వంటివి కప్పి ధాన్యం తడకకుండా భద్రపరుచుకున్నారు. వీటి విషయం అలా ఉంచితే ఇప్పుడిప్పుడే తయారవుతున్న మామిడి కాయలు రాలి నేలను పడ్డాయి. కరగ పాడు గ్రామ సర్పంచ్ బొమ్మిన నాగలక్ష్మి నాగరాజుకు చెందిన మామిడి తోటలోని కాయలు మొత్తం రాలిపోవడంతో చేసేది లేక ఇప్పుడే తయారవుతున్న కాయలను చూసి కన్నీరు మున్నీరవుతున్నారు. వేలాది రూపాయల నష్టం వాటిల్లిందని వాపోతున్నారు. అలాగే వర్జీనియా పొగాకు సైతం అక్కడక్కడ తడిసినట్లు సమాచారం మొత్తం మీద అకాల వర్షం అందర్నీ ఇబ్బందులకు గురిచేసింది అనడంలో ఎటువంటి సందేహం లేదు.

## బ్రహ్మారాజుకు శుభాకాంక్షలు తెలిపిన జనసేన నేతలు



**గోపాలపురం,పెన్ పవర్, ఫిబ్రవరి 6:** గోపాలపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నల్లజర్ల మండలం ప్రకాశరావు పాలెం గ్రామానికి చెందిన యద్దనపూడి బ్రహ్మ రాజు ఎంపిక అయ్యిన విషయం తెలిసిందే. అయితే ఆదివారం మండలంలోని కొన్ని గ్రామాలకు చెందిన జనసేన నాయకులు బ్రహ్మ రాజును కలిసి శు భాకాంక్షలు తెలియచేశారు.కూటమి ప్రభుత్వం నమ్మకం తో పదవి కట్ట బెట్టింది అని ఆ పదవికి వన్నె తెచ్చి రైతుల సంక్షేమానికి కృషి చెయ్యాలని అన్నారు.అలాగే కూటమి ప్రభుత్వ పేరు ప్రఖ్యాతలు మరింత పెంచాలని అన్నారు. బ్రహ్మారాజును అభినందించిన వారిలో జనసేన పార్టీ ఐటి కోఆర్డినేటర్ ఉన్నమట్ల సత్య కిరణ్, సింగరాజుపాలెం జనసేన అధ్యక్షుడు దొండపాటి బాబు, ప్రకాష్ రావు పాలెం జనసేన అధ్యక్షుడు రాసమల్ల నాగరాజు, జనసేన సీనియర్ నాయకుడు దొండపాటి శ్రీను, ఉన్నమట్ల సాయి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మ రాజు జనసేన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతు పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు : రాష్ట్రమంత్రి నిమ్మల




**రైతుల మేలు కోరే కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలి**

**శివదేవునిచిక్కాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి**

**పెనుమంట్ర(పోడూరు), పెన్ పవర్, ఏప్రిల్ -6 :** రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని, కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని రాష్ట్ర జలవరణం రామారాయుడు అన్నారు. పాలకొల్లు మండలం శివదేవుని చిక్కాల గ్రామంలో రైతు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో రైతులు పండించిన ధాన్యమును స్వేచ్ఛగా అమ్ముకునే పరిస్థితి లేదన్నారు. కూటమి ప్రభుత్వంలో ధాన్యం అమ్మిన 48 గంటల్లో ధాన్యం సొమ్ములు రైతుల ఖాతాల్లో జమవుతున్నాయని స్పష్టం చేశారు. జగన్ ప్రభుత్వం రైతులకు ఎగ్గొట్టిన రూ. 1,654 కోట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు చెల్లించారన్నారు. జగన్ సాగునీటి వ్యవస్థను నిర్వీర్యం చేస్తే.నేడు చంద్రబాబు పోలవరం ప్రాజెక్టుతో పాటు అన్ని ప్రాజెక్టులు, రిజర్వాయర్లను, కాలువల ప్రక్షాళన పనులను పెద్ద ఎత్తున చేపడుతున్నారని తెలిపారు.జగన్ రైతు భరోసా పేరుతో వ్యవసాయాన్ని గాలికి వదిలేసి రైతులను దగా,మోసం చేశాడన్నారు. చంద్రబాబు హయాంలో 50 శాతం సబ్సిడీతో కృషి ట్రాక్టర్లు, ఇంజన్లు, వరి కోత యంత్రాలు ఇవ్వగా జగన్ పాలనలో కనీసం బరకం ముక్కు ఇవ్వలేని దుస్థితి నెలకొంది అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జాయింట్ కలెక్టర్.. టి. రాహుల్ కుమార్ రెడ్డి,%=ఖా% దాసిరాజు, %ఎతీశ్% యడ్ల దుర్గ కిషోర్ డిప్యూటీ తాసిల్దార్ నరేష్ కుమార్ సివిల్ సప్లై డి. ఎం.. శివ రామ్ ప్రసాద్ జిల్లా వ్యవసాయ అధికారి.. %గ%. వెంకటేశ్వర్లు జిల్లా కోపరేట అధికారి ఎం నాగరాజు సబ్ డివిజనల్ కో-ఆపరేటివ్ అధికారి ఎస్ శ్రీనివాస్ ఏం పి డి ఓ. ఉమా మహేశ్వరావు ఈ ఓ పి ఆర్ డి.మూర్తి బాబు ఏ ఈ. హౌసింగ్..జిల్లా సప్లై అధికారులు ఎన్ సరోజ, ఏ డి ఏ పార్వతి, ఎంఎల్ఓ పి విజయ్ శ్రీ సర్పంచ్ దిడ్లమణి వజ్రం, ఎంపీటీసీ మెడిది స్వర్ణ, సాధనాల ఉదయభాస్కర్, వడ్డే గణి, కోటిపల్లి చిన్నబాబు , గన్న బత్తుల్ల గణేష్, రొక్కల పృధ్వి, గన్ బత్తుల శ్రీనివాస్,ఈదరా సత్యనారాయణ, పప్పుల శ్రీనివాస్, తదితరు నాయకులు పాల్గొన్నారు

## శ్రీరామనామం సర్వపాపహరణం- సర్పంచ్ నాగరాజు





**గోపాలపురం,పెన్ పవర్, ఏప్రిల్ 6:**శ్రీరామ నామాన్ని జపిస్తే సర్వ పాపాలు తొలగిపోతాయని నియోజకవర్గంలోని నల్లజర్ల మండలం తెలికిచెర్ల గ్రామ సర్పంచ్ బండి చిన్న నాగరాజు అన్నారు. పంచాయతీలోని తమతతం కుంట గ్రామంలో ఉన్న శ్రీ సీతారాముల ఆలయం వద్ద శ్రీరామ నవమి వేడుకలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం జరిగిన సీతారాముల కల్యాణ క్రతువులో బండి కృష్ణవేణి చిన్న నాగరాజు దంపతులు పాల్గొన్నారు. సీతారాములవారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద మంత్రాలు,మంగళ వాయిద్యాలు, బాణాసంచా కాల్పుల మధ్య కల్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. అనంతరం సీతారామస్వామి లక్ష్మణ ఆంజనేయులకు నైవేద్యంగా పెట్టిన వడపప్పు, పానకంలను భక్తులకు ప్రసాదంగా అందచేశారు.ఆలయ ఉత్సవ కమిటీ,గ్రామం లోని భక్తుల సహకారంతో తొమ్మిది రోజులపాటు ఈ వేడుకలు నిర్వహించనున్నామని గ్రామస్తులు తెలిపారు.

# చింతలూరులో ట్రాఫిక్ జామ్





**మూడు గంటల పాటు భక్తులు నరకయాతన**

**చంటిపిల్లలతో వచ్చిన తల్లులు బాధ వర్ణణాతీతం**

**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 06:**చింతలూరులో వేంచేసియున్న శ్రీనూకాంబిక అమ్మవారి తీర్థానికి వచ్చిన భక్తులతో పాటు బారీ వాహనాల రాకపోకల వల్ల విపరీతమైన ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. అసలే ఇరుకు రోడ్డు కావడంతో పాటు బారీ వాహనాలు యధావిధిగా రాకపోకలు సాగించడంతో కొత్తూరు నుంచి వెదురుమూడి రోడ్డులో రెండు కిలోమీటర్ల మేర మూడు గంటల పాటు ట్రాఫిక్ స్థంభించి పోయింది. దీనివల్ల చంటిపిల్లల తల్లులు, మహిళలు, చిన్నారులు, వృద్ధులు సుమారు మూడు గంటల పాటు నరకయాతన అనుభవించారు, ట్రాఫిక్ దుస్థితిపై స్పందించవలసిన దేవాదాయశాఖ, పోలీసుశాఖ ఆలస్యంగా స్పందించడంతో ప్రయాణీకులే ట్రాఫిక్ కానిస్టేబుల్స్ అవతారం ఎత్తి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తుల వాహనాలను ఒక పద్ధతి ప్రకారం కాకుండా రోడ్డుకు ఇరువైపుల ఇష్టానుసారం పార్కింగ్ చేయడంతో ఈట్రాఫిక్ సమస్యకు కారణమైంది. చింతలూరు తీర్థంలోని ఏర్పాట్లను కేవలం మూడు రోజులకే పరిమితం చేసి అనంతరం భక్తుల సౌకర్యాల కల్పనను అధికారులు గాలికి వదిలేయడంతో ప్రతియేటా ఈపరిస్థితి సంభవిస్తుందని భక్తులు ఆరోపిస్తున్నారు.

**భక్తుల పట్ల అంత నిర్లక్షమేలా!**

శ్రీనూకాంబిక అమ్మవారి తీర్థానికి సంబంధించి భక్తులు నెల రోజుల పాటు ప్రతి ఆది, శుక్రవారాల్లో అధిక సంఖ్యలో వస్తుంటారని అధికారులకు తెలిసినా ఉదాసీనంగా వ్యవహరిస్తూ నిర్లక్ష్య దోరణీతో పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తుంది. ఉభయ గోదావరి జిల్లాల నుంచి అత్యంత వ్యయ ప్రయాసలకోర్చి శ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తుల పట్ల దేవాదాయశాఖ పర్యవేక్షణలో ఇతర శాఖల అధికారులు నిర్వహిస్తున్న విధుల నిర్వహణ తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ట్రాఫిక్ జామ్ సమస్యపై పోలీసు స్టేషన్‌కు వినతులు వెల్లువెత్తడంతో ఆలమూరు ఎస్సై ఎం.అశోక్ నేతృత్వంలో సిబ్బంది వచ్చి కొద్ది సమయం తరువాత ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

## ప్రజలకు పనిచేసేది కూటమి ప్రభుత్వం.. పనికిమాలిన ప్రభుత్వం జగన్ది :మంత్రి నిమ్మల

- కూటమి ప్రభుత్వాన్న బలపరచండి
- పాలకొల్లులో రూ 1.76 కోట్లతో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన



**పెనుమంట్ర,(పోడూరు), పెన్ పవర్, ఏప్రిల్ -6:** రాష్ట్రంలో ప్రజలకు పని చేసేది కూటమి ప్రభుత్వం అని, వైసిపి గత ఐదేళ్ల పాలనలో ప్రభుత్వం జగన్ది అని భవిష్యత్తులోనూ ఏకగ్రీవంగా బలపర్చాలని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు మండలం గవరపేట గ్రామంలో రూ 1.76 కోట్లతో పంట కాలువపై రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. మంత్రి రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ లకు గరగర నృత్యం, పూల వర్షం, బాణా సంచా వంటి వాటితో స్వాగతం పలికి హారతులు ఇచ్చారు. ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి, మాజీ ఎమ్మెల్సీలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల పాలనలో ఎటువంటి మేలు జరగలేదని, నేడు చంద్రబాబు హయాంలో అభివృద్ధి, సంక్షేమం దిశగా మంచి పాలన అందుతుందన్నారు. పనిచేసే ప్రభుత్వానికి, పనికిమాలిన ప్రభుత్వానికి తేడా ఇదేననే ఆలోచన చేసి వైసీపీకి ఓటు వేసే కొద్ది మంది కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. ఈ గ్రామం అంటే తనకు అభిమానం గౌరవం అని మంత్రి రామానాయుడు తెలిపారు .టిడిపి అంటేనే బీసీలు, బీసీలు అంటేనే గవరపేటని గత టిడిపి ప్రభుత్వ హయాంలో తొలిసారి ఎమ్మెల్యేగా ఈ గ్రామ అభివృద్ధికి కోట్లాది రూపాయలు నిధులు తీసుకువచ్చానని, ఇంటింటికి వీధి వీధికి సిమెంట్ రహదారుల నిర్మాణం చేపట్టానన్నారు. ప్రధాన ఆర్ అండ్ బి రహదారి నిర్మాణం, మంచినీటి పథకం వంటివి తన హయాంలోనే జరిగాయి అన్నారు. గత వైసిపి ప్రభుత్వ ఐదేళ్ల ఏ ఒక్క పని నోచుకోలేదని, మళ్లీ కుటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి జరుగుతుందన్నారు. చిన్నపాటి ఈ గ్రామంలో రిటైనింగ్ వాల్ కు కోటి 70 లక్షలు ఇచ్చానని, అవసరమైతే. మరో రెండు కోట్లు ఇస్తానన్నారు .గ్రామంలో దశలవారీగా సమస్యలు ఒక్కొక్కటిగా తీరుస్తానని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, పాలకొల్లు ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

వెదుళ్ళ పాలెంలో డ్రైనేజీ సమస్య తీరుస్తా- మంత్రి రామానాయుడు..

వెదుళ్ళ పాలెం లో దీర్ఘకాలికంగా వేధిస్తున్న డ్రైనేజీ సమస్యను తీరుస్తానని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మల్ల వెంకట మురళి ఎల్లపు లోకేష్, మల్ల వెంకట సత్యనారాయణ, దాడి వీరబాబు, సూరిశెట్టి ఆదినారాయణ, %ఎ% తరుణ్, చాగంటి అన్నవరం, పెనుమత్స సత్యనారాయణ రాజు, కూడ కకోటేశ్వరరావు ఆ దూరి,శ్రీనివాసరావు, ఆకుల అబ్బులు, ఆకులు చిన్న, పెనుమత్స రామభద్ర రాజు ఇంటి శ్రీరాముడు, పాముల రజిని కుమార్, అందుకోటి వీరభద్రం, నడపన నుంచి జగపతిరావు కామి శెట్టి అయ్యప్ప నాయుడు, దొడ్డ ఏడుకొండలు సాగ సత్యనారాయణ, దిడ్ల రామాంజనేయులు తదితరు నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు





**రాజవొమ్మంగి, పెన్ పవర్ ఏప్రిల్ 6:**శ్రీరామనవమి పర్వ దినాన్ని పురస్కరించుకొని మండలంలో వాడ వడలా శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజవొమ్మంగి గాంధీ సెంటర్ లో శ్రీ కోదండ రామ ఆలయం, కమ్మరిపేటలో నూతనంగా నిర్మించిన శ్రీ ప్రసిద్ధి కోదండ రామాలయం, శాంతినగర్ రామాలయంలలో భక్తులు తెల్లవారుజాము నుండి శ్రీ సీతారాములను దర్శించుకొని పూజలు నిర్వహించారు. స్వామి వారికి పానకం, చలివిడి వడపప్పు నైవేద్యంగా సమర్పించారు.ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు పానకం, తీర్థ ప్రసాదాలు అందించగా కొన్ని చోట్ల అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక గాంధీ సెంటర్ లో ఉన్న రామాలయం వద్దముప్పన్న కేశవ్ దంపతులు, కమ్మరి పేటలో ఉన్న రామాలయం వద్ద మిరియాల అప్పన్న బాబు దంపతులు పీటల మీద కూర్చుని శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపించారు.అప్పలరాజుపేట, శరభవరం, జడ్డంగి, లబ్బర్తి, లాగరాయి, కిం ద్ర, కొండపల్లి, దూసరపాము , బడదనాంపల్లి, వట్టిగడ్డ, చెరుకుంపాలెం, అమీనాబాద్, కోమరాపురం, వాతంగి, లో దొడ్డి తదితర గ్రామాలలో ఉన్న రామాలయాలలో భక్తులు తెల్లవారుజాము నుండి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రాములోరి కళ్యాణం జరిపించారు.

## శ్రీరామనవమి వేడుకల్లో ముస్లింలు మజ్జిగ వితరణ



**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 06:**మత సామరస్యాన్ని దాటుతూ అంబేద్కర్ కోనసీమ జిల్లా అలమూరు మండలం మడికి శివారు చిలకలపాడులో ఆదివారం జరిగిన శ్రీరామనవమి వేడుకలలో రామాలయం వద్ద అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ చేసారు. సీతారాముల కళ్యాణం వేడుకలలో బాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ జిల్లా అధ్యక్షులు షేక్ సుల్తాన్ మాట్లాడుతూ అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ వ్యవస్థాపకులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ శ్రీరామచంద్ర మహారాజు, శ్రీకృష్ణ మహారాజుల్ని గొప్ప దైవ సందేశ హరులుగా పేర్కొన్నారుని, సర్వ మతాల సారాంశం ఒకటేనని బోధించారనీ, ఇలాంటి మతసామరస్య కార్యక్రమాలను దేశవ్యాప్తంగా కమ్యూనిటీ నిర్వహిస్తోందన్నారు. జిల్లా ఇంచార్జ్ మహమ్మద్ సిరాజ్ మాట్లాడుతూ హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ (అ.స) 1889వ సంవత్సరంలో పంజాబ్ రాష్ట్రం ఖాదియాన్ నగరంలో అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీని స్థాపించారని, వారు ఇస్లాం వ్యవస్థాపకులు ముహమ్మద్ ప్రవక్త చేసిన భవిష్యవాణి ప్రకారం తానే వాగ్దాత్త మసీహ్ అని ప్రకటించారు. ఈ కమ్యూనిటీ నేడు ప్రపంచవ్యాప్తంగా 200కి పైగా దేశాల్లో శాంతి, సమానత్వం, న్యాయం,మతసామరస్యంతో కూడిన సమాజ నిర్మాణాన్ని లక్ష్యంగా చేసుకొని, అందరిని ప్రేమించు ఎవ్వరినీ ద్వేషించకు' అనే నినాదంతో 'హ్యూమానిటీ ఫస్ట్' శాఖ ద్వారా మానవ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. కమ్యూనిటీ ప్రస్తుత ఖలీఫా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ నేతృత్వంలో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు దొండపాటి సుబ్బరాజు, కొత్తపల్లి నగేష్ ,ఈదర రమేష్, కొత్తపల్లి కృష్ణ, కమ్యూనిటీ రాష్ట్ర ప్రజా సంబంధాల ప్రతినిధి మహమ్మద్ జావిద్ అహ్మద్,మౌల్వి ముహమ్మద్ అక్బర్, మీను పాషా, గుల్ మీరా తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సీతమ్మకు రూ. 2.50లక్షల విలువైన బంగారు చింతాకు పతకం అందజేత





**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 06:**శ్రీరామనవమి సందర్భంగా పెదపళ్ళ తూర్పు వీధి రామాలయంలో వేంచేసియున్న శ్రీసీతారాములకు ఆదివారం కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కాకర్లమూడి వెంకట సుభద్రాదేవి సీతమ్మవారికి రూ. 2.50 లక్షల విలువైన బంగారు చింతాకుపతక హారాన్ని కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా తూర్పు వీధి రామాలయకమిటీ సుభద్రాదేవి దాతృత్వాన్ని కొనియాడుతూ చిరు సత్కారం చేశారు. గతం నుంచి గ్రామంలో ఉన్న పలు ఆలయాలకు భూరి విరాళాలు అందించడంతోపాటు, తూర్పు వీధి రామాలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న సుభద్రాదేవి సేవలను వారు కొనియాడారు. దుశ్శాలువా కప్పి, సీతారాముల వెండి జ్ఞాపికను అందించి సత్కరించారు. అనంతరం చింతాకు పతకహారాన్ని సీతమ్మవారికి అలంకరింప చేశారు. ఇదే ఆలయంలో సీతమ్మవారికి గ్రామానికి చెందిన గారపాటి అన్నపూర్ణ రూ. 20 వేల విలువైన వెండి వడ్డాణాన్ని కానుకగా అందించారు. ఆమెను పలువురు అభినందించారు.

## కమనీయం రమణీయం సీతారాముల కళ్యాణం

### శ్రీరామ నామస్మరణతో మార్మోగిన ఆలయాలు



**సీతానగరం, పెన్ పవర్, ఏప్రిల్ 06:**శ్రీరామనవమి సందర్భంగా పలు రామాలయాలలో ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా శ్రీరామనవమి సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగా అధ్యక్షులు రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా పలు రామాలయాలను సందర్శించి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. పలు ఆలయాలలోసీతారాముల కళ్యాణంను వేద పండితుల మంత్రోచ్ఛారణలతో ఘనంగా నిర్వహించారు. సీతానగరం మండలంలోని రఘుదేవపురం గ్రామం నందు రామాలయంలో నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకల కార్యక్రమంలో రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ రాష్ట్రంలోనిప్రజలందరూసుఖసంతోషాలతో,ఆయురోగ్యాలతో ఉండాలని స్వామివారిని మనసారా కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## వైభవంగా మామిడాడ రాములోరి కళ్యాణం.. ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు అందించిన ఎమ్మెల్యే దంపతులు.. కలెక్టర్ షాన్మోహన్ దంపతులు..





**అనపర్తి,పెన్ పవర్,ఏప్రిల్ 6 :**తూర్పు భద్రాద్రిగా పేరుగాంచిన కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లల మామిడాడ లోని శ్రీ కోదండ రామచంద్రమూర్తి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య మంగళ వాయిద్యాల నడుమ సీతారాముల కళ్యాణం ఆధ్యాంతం రమణీయంగా సాగింది పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని అనంతరం కల్యాణాన్ని తిలకించారు. గొల్లల మామిడాడ లో ఎంతో ప్రసిద్ధి చెంది, రెండు శతాబ్దాల చరిత్ర, కలిగిన రామాలయం లో శ్రీ కోదండ రామచంద్ర మూర్తి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది, అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం గొల్లల మామిడాడ లో రెండు శతాబ్దాల కాలంగా రామనామస్మరణతో మార్మోగుతున్న రామాలయం లో కొలువై ఉన్న శ్రీ కోదండ రామచంద్ర మూర్తి కళ్యాణం ఎంతో అంగరంగ వైభవంగా జరిగింది. భద్రాచలం తరువాత అంతటి వైభవం కలిగిన గొల్లల మామిడాడ లో ని శ్రీరామచంద్ర మూర్తి కల్యాణాన్ని భద్రాచలం లో ఏ విధంగా కల్యాణ క్రతువు నిర్వహిస్తారో అదేవిధంగా ఇక్కడ కూడా అధేవిధం గా కళ్యాణం నిర్వహించడం అనావాయితిగా వస్తుందని ఇక్కడ ఉన్న గ్రామప్రజలు చెబుతూ ఉంటారు. శ్రీరామనవమి సందర్భంగా వేకువ జాము నుండే స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో స్వామివారి కల్యాణాన్ని ప్రారంభించారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని చూసేందుకు వేల సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.. భక్తుల శ్రీరామ నామస్మరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభనం సంతరించుకుంది. రాష్ట్ర ప్రభుత్వం తరుపున మంచి ముత్యాలు, పట్టువస్త్రాలను కాకినాడ జిల్లా కలెక్టర్ సాగిలి షాన్ మోహన్, అనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దంపతులు స్వామివారికి నూతన పట్టు వస్త్రాలను సమర్పించారు, విశేష భక్తజనం శ్రీరామ నామస్మరణలతో వేద పండితుల వేద మంత్రాల నడుమ స్వామి వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగల జరిగింది. రెండు శతాబ్దాల చరిత్ర ఉన్న ఈ రామాలయంలో కొలువై ఉన్న రాములవారి కళ్యాణం అనంతరం కల్యాణ క్రతువులో భాగమైన తలంబ్రాల బియ్యాన్ని ఇంటికి తీసుకువెళ్లి పరమాన్నం , పాయసం, కానీ చేసుకున్న తిన్న వారికి సంతానం కోరినకోర్కెలు పెళ్లికాని వారికి పెళ్లి అవుతుందని ఇక్కడ భక్తులకు ప్రగాఢ విశ్వాసం. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు పలు ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలువ పందిళ్ళలో భక్తులు కూర్చొని స్వామివారి కల్యాణాన్ని తిలకించారు.







## సీతారాముల కళ్యాణం మహోత్సవం వాడవాడలా ఘనంగా

# శ్రీరామ గౌడసంఘం పెద్దలకు ఘన సత్కారం





**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 6:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామ మెయిన్ రోడ్ లో వేంచేసియున్న శ్రీరామ సీత సమేతంగా కొలువు ఉన్న ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు ఆది వారం ఘనంగా నిర్వహించారు . సీతారామ కళ్యాణ మహోత్సవం అయినవిల్లి నాగు దంపతులు పూజా కార్యక్రమం లో పాల్గొని ఎంతో చక్కగా భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం గ్రామ ఊరేగింపులో సీతారాముల పల్లకిపై గ్రామ వీధుల్లో విహరిస్తూ భక్తులను ఆశీర్వచనాలు అందించారు . అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం గౌడ సంఘ పెద్దలను ఆలయ అధ్యక్షులు అత్తిలి వెంకట్ దుస్సాలులతో సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ శ్రీరామనవమి పరిష్కరించుకుని సంఘం పెద్దలను గౌరవించుకోవడం చాలా సంతోషదాయకంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# బుమ్రా వచ్చేశాడుగా... ముంబయి ఇండియన్స్ లో కొత్త జోష్

గాయం నుంచి కోలుకున్న బుమ్రా

బుమ్రా పునరాగమనం చేశాడంటూ ముంబయి ఇండియన్స్ ప్రకటన

ఆర్సీబీతో ఎంఐ మ్యాచ్ లో ఆడనున్న బుమ్రా!



**హైదరాబాద్ పెన్ పవర్:** ముంబై ఇండియన్స్ అభిమానుల్లో ఆనందం వెల్లివిరిసేలా, స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా రాబోయే ముంబయి ఇండియన్స్ జట్టులోకి పునరాగమనం చేశాడు. గాయం నుంచి పూర్తిగా కోలుకున్న బుమ్రా జట్టులో చేరాడని ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీ వెల్లడించింది. ఎంఐ ఫ్యాన్స్ కు ఇది నిజంగా పూనకాలు తెచ్చే వార్తే. ఎందుకంటే, ఈ ఐపీఎల్ సీజన్ లో సరైన స్ట్రయిక్ బౌలర్ లేక ఆ జట్టు తీవ్రంగా ఇబ్బంది పడుతోంది. ఇప్పటిదాకా 4 మ్యాచ్ లు ఆడితే, అందులో మూడింట్లో ఓడిపోయింది. ఈ నేపథ్యంలో, బుమ్రా తిరిగొచ్చాడన్న వార్త అభిమానులను ఆనందోత్సాహాల్లో ముంచెత్తుతోంది. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబయి ఇండియన్స్ ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా ఒక వీడియోను విడుదల చేస్తూ ప్రకటించింది. "గర్జించడానికి సిద్ధం" అనే క్యాప్షన్‌తో వీడియోను పంచుకుంది. బుమ్రా తిరిగి రావడం ముంబయి ఇండియన్స్‌కు ఎంతో ఊరటనిచ్చే అంశం. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (%జశీజు%) గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో బుమ్రా పునరాగమనానికి మార్గం సుగమం అయింది. బుమ్రా రాకతో

ముంబై ఇండియన్స్ బౌలింగ్ దళం మరింత బలోపేతం అవుతుంది. బుమ్రా రాకతో జట్టుకు ఒక కొత్త ఊపు వస్తుందని భావిస్తున్నారు. బుమ్రా తన కచ్చితమైన యార్కర్లతో ప్రత్యర్థులను కట్టడి చేయగలడు. ఒత్తిడిలో కూడా ప్రశాంతంగా ఉంటూ జట్టుకు విజయాలు అందించగల సత్తా ఈ రైటార్మ్ పేసర్ సొంతం. ముంబయి ఇండియన్స్ తన తదుపరి మ్యాచ్‌లో రేపు వాంఖడే స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడుతుంది. ఈ మ్యాచ్ లో బుమ్రా ఎలాంటి ప్రభావం చూపిస్తాడన్నది సర్వత్రా ఆసక్తి కలిగిస్తోంది.

# ప్రేక్షకులపై దాడికి ప్రయత్నించిన పాకిస్థాన్ క్రికెటర్

కివీస్‌తో వన్డే సిరీస్‌లో పాక్ ఓటమి

ఆటగాళ్లను హేళన చేసిన ప్రేక్షకులు

పాక్ క్రికెటర్ ఖుష్‌దిల్ షా ఆగ్రహం... ఓ అభిమానిపైకి దూసుకెళ్లిన వైనం

ప్రేక్షకుల ప్రవర్తనను ఖండించిన పీసీబీ



**హైదరాబాద్ పెన్ పవర్:** కివీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో పాకిస్థాన్ క్లీన్ స్వీప్ ఓటమి ఎదుర్కోవడంతో అభిమానులు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో, స్టేడియంలో ఆటగాళ్లు, అభిమానుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పాక్ క్రికెటర్ ఖుష్‌దిల్ షా ఏకంగా అభిమానులపై దాడికి యత్నించాడు. దీనిపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) స్పందించింది. బే ఓవెల్ మైదానంలో జరిగిన చివరి మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో పాకిస్థాన్ ఓడిపోయింది. దీంతో ఆగ్రహించిన కొందరు అభిమానులు ఆటగాళ్లను దూషించారు. డగౌట్‌లో ఉన్న ఖుష్‌దిల్ షాను లక్ష్యంగా చేసుకుని అసభ్యకరంగా మాట్లాడారు. వారిని వారించే ప్రయత్నం చేసినా వినకపోవడంతో ఖుష్‌దిల్ షా సహనం కోల్పోయి ఒక అభిమానిపైకి వెళ్లాడు. వెంటనే భద్రతా సిబ్బంది అతన్ని అడ్డుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఈ సంఘటనపై పీసీబీ ఒక ప్రకటన విడుదల చేసింది. పాక్ ఆటగాళ్లను లక్ష్యంగా చేసుకుని దూషించింది విదేశీ ప్రేక్షకులు అని వెల్లడించింది. వారి ప్రవర్తనను ఖండిస్తున్నామని పేర్కొంది. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేసినప్పుడు ఖుష్‌దిల్ షా వారిని వారించడానికి ప్రయత్నించాడని, దీనికి ప్రతిస్పందనగా వారు మరింత అనుచితంగా ప్రవర్తించారని తెలిపింది. స్టేడియం అధికారులు జోక్యం చేసుకుని దురుసుగా ప్రవర్తించిన ఇద్దరు వ్యక్తులను బయటకు పంపించారని పీసీబీ పేర్కొంది. కాగా, ఆ ప్రేక్షకుల్లో కొందరు ఆఫ్ఘనిస్తాన్ కు చెందిన వారు ఉన్నట్లు సమాచారం.

# ఐపీఎల్‌కు రిటైర్మెంట్ అంటూ వార్తలు.. క్లారిటీ ఇచ్చిన ధోనీ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంటర్నెట్ డెస్క్: చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ ఆటగాడు మహేంద్ర సింగ్ ధోనీ ఐపీఎల్ కు రిటైర్మెంట్ ప్రకటిస్తాడని శనివారం వార్తలొచ్చాయి. చెపాక్ వేదికగా దిల్లీ క్యాపిటల్స్, చెన్నై మధ్య జరిగిన మ్యాచ్‌ను వీక్షించేందుకు ధోనీ తల్లిదండ్రులు పాన్ సింగ్, దేవకీదేవీ స్టేడియానికి వచ్చారు. సాధారణంగా వారు మ్యాచ్‌లు చూసేందుకు రారు. కానీ దిల్లీ మ్యాచ్‌కు రావడంతో మాహీ రిటైర్మెంట్ ప్రకటిస్తాడని కథనాలు పుట్టుకొచ్చాయి. మ్యాచ్ అనంతరం ధోనీ ఆ ప్రకటన చేయకపోవడంతో అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన ధోనీ.. తన రిటైర్మెంట్ వార్తలను ఖండించాడు. సీజన్ పూర్తయ్యేవరకు ఐపీఎల్‌కు వీడ్కోలు పలికే ఆలోచన లేదని పేర్కొన్నాడు. "ఇప్పటికిప్పుడు ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించను. నేనింకా ఐపీఎల్‌లో ఆడుతున్నా. ఈ విషయంపై ఏడాదికి ఒకసారి సమీక్షించుకుంటా. ప్రస్తుతం నాకు 43 ఏళ్లు. జులైలో 44వ ఏటలోకి అడుగుపెడతా. ఇంకా ఆడాలా?వద్దా అని నిర్ణయించుకోవడానికి నాకు 10 నెలల సమయం ఉంది. నా రిటైర్మెంట్ ఎప్పుడు అని నిర్ణయించేది నేను కాదు.. నా శరీరం. సీజన్ ప్రారంభానికి ముందు శరీరం సహకరిస్తోందనిపిస్తే ఆడతా. 'ఇక చాలు' అని అనిపించేంతవరకు ఇదే విధానాన్ని కొనసాగిస్తా"

**- మహేంద్ర సింగ్ ధోనీ**

ఇక, ఈ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ పేలవ ప్రదర్శన చేస్తోంది. తొలి మ్యాచ్‌లో ముంబయిపై గెలిచిన సీఎస్కే.. తర్వాత వరుసగా మూడు మ్యాచ్‌ల్లో ఓటమిపాలైంది. చెన్నై తదుపరి మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ ఏప్రిల్ 8న చండీగఢ్ వేదికగా జరగనుంది.

# చరణ్ ఫ్యాన్స్‌కి కిక్కిస్తున్న జాన్వీ

సంప్రదాయ దుస్తుల్లో అలయ ఎఫ్ ఎలిగెంట్ లుక్ అభిమానులను ఆకట్టుకుంది

కాలాతీతమైన ఆకర్షణతో దివి వద్యా రైజింగ్ స్టార్

వరుస ఫోటోషూట్లతో అగ్గి రాజేస్తోంది జాన్వీ కపూర్. సాటి కథానాయికలతో పోలిస్తే జాన్వీ టూమచ్ బోలిగా చెలరేగిపోతోంది. అందుకు సంబంధించిన ఫోటోగ్రాఫ్స్ ఇంటర్నెట్‌ని షేక్ చేస్తున్నాయి. ముఖ్యంగా జాన్వీలోని అల్ట్రా గ్లామరస్ కోణం యువతరానికి స్పెషల్ ట్రీట్‌గా మారుతోంది. ఇటీవల లాక్మేవీక్ లో స్పెషల్ కాన్సెప్ట్ తో రక్తి కట్టించిన జాన్వీ కపూర్.. వేదికపై తనదైన గ్లామర్ ని ఎలివేట్ చేస్తూ మతులు చెడగొట్టింది. ఈ భామ బోల్డ్ షో సోషల్ మీడియాను బ్రేక్ చేసింది. ఇంతలోనే మరో యూనిక్ ఫోటోషూట్ తో రెచ్చిపోయింది. ఈ అల్ట్రా స్టైలిష్ అల్ట్రా గ్లామ్ ఫోటోషూట్ నుంచి వరుస ఫోటోగ్రాఫ్స్ ఇంటర్నెట్ లో షేర్ అవుతున్నాయి.జాన్వీ టాలీవుడ్ లో అడుగు పెట్టాక మరింతగా రెచ్చిపోతోందని అభిమానులు కామెంట్ చేస్తున్నారు. అయితే మామ్ శ్రీదేవికి ఉన్న ఇమేజ్ కి భిన్నమైన ఇమేజ్ ని జాన్వీ సొంతం చేసుకుంటోంది. క్లాసిక్ డే నటి శ్రీదేవి గ్లామరస్ పాత్రల్లో నటించినా.. ట్రెడిషన్ పరంగా హద్దులు దాటలేదు. కానీ జాన్వీ అందుకు భిన్నమైన ఇమేజ్ ని తెచ్చుకుంటోంది. ఒక్కోసారి ఈ భామ చెలరేగి గ్లామర్ ని ఎలివేట్ చేస్తుంటే తనను ఉర్ఫీ జావేద్ తో పోలుస్తున్నారు. జాన్వీకి సోషల్ మీడియాలో భారీ ఫాలోయింగ్ ఉంది. ఈ భామ పోస్టింగులు రక్తి కట్టిస్తున్నాయి. జాన్వీ సోషల్ మీడియా పోస్టింగులపై యూత్ రకరకాల కామెంట్లు చేస్తున్నారు. ముఖ్యంగా చరణ్ అభిమానులు జాన్వీ బోల్డ్ నెస్ పై రకరకాల కామెంట్లతో విరుచుకుపడుతున్నారు.

యంగ్ టైగర్ తో దేవర లాంటి బ్లాక్ బస్టర్ లో నటించిన జాన్వీ బుచ్చి బాబు సనా దర్శకత్వంలో రామ్ చరణ్ సరసన క్రీడా నేపథ్య చిత్రం పెద్దిలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా విడుదలైతే జాన్వీకి మరింత మంచి పేరొస్తుందని భావిస్తున్నారు. ఇందులో జాన్వీకి నటనకు ఆస్కారం ఉన్న పాత్రలో బుచ్చిబాబు అవకాశం కల్పించాడని చెబుతున్నారు.







On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com